జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 4 సంచిక 114 | హైదరాబాద్, ఫిబ్రవరి 11 గురువారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

## వారి మధ్య తేడా తెలుసుకోవాలి:మోదీ



న్యూఢిల్లీ,ఫిబ్రవరి 10, ప్రజాపాలన : ఆందోళనకారులు, ఆందోళన జీవుల మధ్య తేడాను ప్రజలు తెలుసుకోవలసిన అవసరం ఉందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ పార్లమెంటులో చేసిన ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మోదీ బుధవారం లోక్‌సభలో మాట్లాడుతూ, సోమవారం ఆయన రాజ్యసభలో మాట్లాడిన విషయాన్ని మరోసారి ప్రస్తావించారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రధాని మోదీ సోమవారం రాజ్యసభలో మాట్లాడుతూ, ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా నిరసనలను ప్రోత్సహిస్తున్నవారిపై మండిపడ్డారు. ఇటువంటి ఆందోళనలు నిర్వహిస్తున్నవారిని కొత్త జాతికి చెందిన ఆందోళనకారులుగా, 'ఆందోళన జీవులు'గా అభివర్ణించారు. మనకు శ్రమజీవులు, బుద్ధి జీవుల గురించి తెలుసునని, కానీ ఆందోళన జీవులు కూడా ఉన్నారని, వీరు ఆందోళనలు చేయకుండా బతకలేరని, ఇటువంటివారి నుంచి మన దేశం రక్షణ పొందాలని అన్నారు. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను క్లుప్తంగా ఎఫ్‌డీఐ అని చెప్పడం పరిపాటి. దీనికి కొత్త అర్థాన్ని మోదీ ఇచ్చారు. మన దేశంలో కొత్త రకం ఎఫ్‌డీఐ తయారైందని వ్యంగ్యంగా అన్నారు. ఫారిన్ డిస్ట్రక్టివ్ ఐడియాలజీ (విదేశీ విధ్వంసక భావజాలం) తయారైందని మండిపడ్డారు. బుధవారం లోక్‌సభలో మోదీ మాట్లాడుతూ, ఆందోళన జీవులు, ఆందోళనకారుల మధ్య తేడాను దేశం తెలుసుకోవలసిన అవసరం ఉందన్నారు. రైతుల ఆందోళన కార్యక్రమాలు పవిత్రమైనవని చెప్పారు. పవిత్ర ఆందోళనలను ఆందోళన జీవులు హైజాక్ చేసి, తీవ్రమైన నేరాల కేసుల్లో జైలులో ఉన్నవారి ఫొటోలను చూపిస్తున్నారని, దీనివల్ల ఏమైనా ప్రయోజనం ఉంటుందా? అని ప్రశ్నించారు. మిగతా 2లో..

## నల్గొండ జిల్లాలో కేసీఆర్ వరాల జల్లు

- త్వరలో అర్హులకు కొత్తగా పింఛన్లు, రేషన్‌కార్డులు
- ప్రజలు వాస్తవాలు గమనించి న్యాయబద్ధమైన తీర్పు ఇవ్వాలి
- హాలియా బహిరంగ సభలో సీఎం కేసీఆర్





నల్గొండ, ఫిబ్రవరి 10, ప్రజాపాలన :నల్గొండ జిల్లాలోని పంచాయతీలు, మున్సిపాలిటీలకు సీఎం కేసీఆర్ వరాలు జల్లులు కురిపించారు. జిల్లా పర్యటనలో భాగంగా హాలియాలో బుధవారం నిర్వహించిన తెరాస బహిరంగసభలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని 844 గ్రామ పంచాయతీలకు రూ.20లక్షల చొప్పున, మండల కేంద్రాలకు రూ.30లక్షల చొప్పున నిధులు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. నల్గొండ మున్సిపాలిటీకి రూ.10కోట్లు, మిర్యాలగూడ మున్సిపాలిటికీ రూ.5కోట్లు, జిల్లాలోని మిగతా మున్సిపాలిటీలకు రూ.కోటి చొప్పున మిగతా 2లో..



### అసెంబ్లీలో లేవనెత్తుతాం: జీవన్ రెడ్డి

మంచిర్యాల: గోదావరి నీళ్లను కేసీఆర్ ఇతర ప్రాంతాలకు తరలిస్తుంటే టీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ఏం చేస్తున్నారని దండేపల్లి రైతు సభలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రశ్నించారు. కడెం ప్రాజెక్టు నీటి సమస్యను అసెంబ్లీలో లేవనెత్తుతానని ఆయన వ్యాఖ్యానించారు. మిగతా 2లో..

## రైతుల ఆందోళన తీవ్రం: 18న దేశవ్యాప్త రైల్ రోకో



న్యూఢిల్లీ: సాగు చట్టాలపై రైతుల ఆందోళన వచ్చే వారంలో మరింత తీవ్రం కానుంది. ఫిబ్రవరి 18న దేశవ్యాప్తంగా 4 గంటల పాటు రైల్‌రోకోకు సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) బుధవారంనాడు పిలుపునిచ్చింది. మధ్యాహ్నం 12 గంటల నుంచి 4 గంటలు వరకూ రైల్‌రోకో నిర్వహించనున్నట్టు రైతు ఆందోళనకు సారథ్యం వహిస్తున్న ఎస్‌కేఎం ఒక ప్రకటనలో తెలిపింది. ఆందోళన జరుపుతున్న రైతులు చర్చలు ప్రారంభించాలంటూ ప్రధాని నరేంద్ర మోదీ లోక్‌సభలో బుధవారంనాడు విజ్ఞప్తి చేసిన కొద్ది గంటలకే ఎస్‌కేఎం ఈ పిలుపునిచ్చింది. నూతన సాగు చట్టాలను రద్దు చేయాలంటూ పంజాబ్, హర్యానా, పశ్చిమ యూపీకి చెందిన రైతులతో సహా వేలాది మంది 76 రోజులుగా ఢిల్లీలోని 3 సరిహద్దు పాయింట్ల వద్ద ఆందోళన సాగిస్తున్నారు. రైతు ప్రతినిధులతో కేంద్ర మంత్రులు పలుమార్లు చర్చలు జరిపినా ఫలితం లేకపోయింది. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా మూడు గంటల సేపు రహదారుల దిగ్బంధానికి ఎస్‌కేఎం ఇటీవల పిలుపునిచ్చింది. చట్టాల ఉపసంహరణకు అక్టోబర్ 2వ తేదీ వరకూ ప్రభుత్వానికి గడువు ఇస్తున్నట్టు ప్రకటించింది. ఆలోగా చట్టాలు రద్దు చేయకుండే తదుపరి కార్యాచరణ నిర్ణయిస్తామని హెచ్చరించింది. తాజాగా, ఈనెల 18న 4 గంటల పాటు దేశవ్యాప్త రైల్ రోకోకు పిలుపునిచ్చింది

## టీఆర్ఎస్ ఇక ఓట్లు అడగకూడదు: విజయశాంతి



హైదరాబాద్: సీఎం కేసీఆర్‌పై మరోసారి బీజేపీ నాయకురాలు విజయశాంతి మండిపడ్డారు. నల్గొండ జిల్లా హాలియాలో సీఎం కేసీఆర్ ప్రసంగాన్ని ఉటంకిస్తూ తన వ్యాఖ్యలను ఆమె సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. 'ముఖ్యమంత్రిగారు మరోమారు ఎన్నికల ప్రసంగాలు మొదలుపెట్టారు. జీహెచ్‌ఎంసీ తర్వాత ప్రజలను ఇప్పుడు మరోసారి కలవక తప్పదని, ఎమ్మెల్సీ, నాగార్జునసాగర్ ఎన్నికల దృష్ట్యా అనుకున్నట్టుంది. మాట నిలబెట్టుకోకుంటే ఓట్లు అడగం... మాట తప్పితే మెడ నరుక్కుంటా... అన్నవన్నీ నిజమే అయితే, టీఆరెఎస్ ఇప్పటికే ఓట్లు అడగకూడదు. ఇక కుర్చీ వేసుకుని స్వయంగా కేసీఆర్ గారు చేస్తానన్న అభివృద్ధి ఎంత ఘనంగా ఉంటదో పక్కనున్న వరంగల్ జిల్లా ప్రజలకు, మిగతా తెలంగాణకు బాగా తెలుసు. మరోసారి ఆ మాటలకు ఇంకెవరూ మోసపోవడానికి సిద్ధంగా లేరని హాలియా సభకు హాజరైన ప్రజలు సీఎం గారి ప్రసంగానికి స్పందించక పోవటాన్ని చూస్తేనే అర్థం అవుతోంది' అని అన్నారు. 'ఓటములతో ఫ్రస్టేషన్ ఎక్కువయి... తెలంగాణ ప్రజలను కుక్కలని... వేదన చెప్పుకోవడానికి వచ్చినవాళ్ళను ఈడ్చుకు పోవాలని... మేం తల్చుకుంటే నాశనమైపోతారని స్వయంగా సీఎం గూండా గిరికి తెగబడుతుంటే ఆ దొరహంకారానికి కర్రుకాల్చి ఓటు ద్వారా వాత పెట్టాల్సిన జిమ్మేదారీని ప్రజలు తీసుకోక తప్పదు. బాధిత మహిళలు కుక్కలా? ఆడబిడ్డలను కుక్కలన్నందుకు యావత్ మహిళా సమాజానికి ఈ ముఖ్యమంత్రి గారు క్షమాపణ చెప్పి తీరాలి' అని విజయశాంతి డిమాండ్ చేశారు.

### ఘనంగా స్నేహాసంస్థల చైర్మన్, బహుజనుల శ్రేయోభిలాషి

## డా.కటికల శివ భాగ్యారావు జన్మదిన వేడుకలు



హైదరాబాద్, ఫిబ్రవరి 10 (ప్రజాపాలన) : మార్గాన్ని దాటేవాడు సమర్థుడు మార్గాన్ని చూపేవాడు నాయకుడు మంచి మార్గంలో పలువురిని తన వెంట తీసుకెళ్తూ ఆ మార్గానికి వారందరినీ యజమానులు చేసేవాడు ధన్యజీవుడు. పక్షికి రెక్కలు లేకుంటే ఎగరలేదు బహుజనులకు మీడియా లేకుంటే అభివృద్ధి లేదు అంటూ బహుజనుల ఐక్యతకై పలు సంస్థలు స్థాపించి బహుజనులను భాగస్వామ్యులుగా చేస్తూ వారి అభ్యున్నతికి పాటుపడుతున్న నిగర్వి, సుమనస్కులు, వినమ్రశీలి స్నేహా సంస్థల చైర్మన్ కటికల శివ భాగ్యారావు జన్మదిన వేడుకలు స్నేహా సంస్థల కేంద్రకార్యాలయం హైదరాబాద్‌లో ఘనంగా జరిగాయి. పే బ్యాక్ టు సొసైటీ అన్న ఉద్దేశ్యంతో "పుస్తకం లేక చదువు ఆగకూడదు"అన్న నినాదంతో తొలుత బహుజన విద్యార్థులకు పుస్తకాల పంపిణీతో మొదలు పెట్టి స్నేహా క్లబ్ ను ప్రారంభించిన కటికల శివ భాగ్యారావు తన అత్యున్నత గవర్నమెంట్ ఉద్యోగం ఐఆర్ఎస్‌కు విఆర్ఎస్ ప్రకటించి బహుజనులకు రాజ్యాధికారమే బహుజనుల అభివృద్ధికి నిజమైన లక్ష్యం అంటూ స్నేహా సంస్థలను నెలకొల్పారు. వికేంద్రీకరణ సూత్రాన్ని ఉపయోగించి తన సంస్థలలో తనతో సహా బహుజనులందరిని డైరెక్టర్‌లుగా చేర్చుకొని వారిని భాగస్వామ్యులుగా, నియోజకవర్గ యజమానులుగా తీర్చిదిద్దుతూ అంచెలంచెలుగా ఎదుగుతూ స్నేహా సంస్థలకు అనుబంధంగా పలు సంస్థలను స్థాపించి బహుజనుల అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు. ప్రజాపాలన పత్రిక, స్నేహా చిట్స్, స్నేహామాక్స్, స్నేహ ఛానల్, మాస్టర్ కీ ఛానల్ మొదలగు అనేక అనుబంధం సంస్థలు ఆయన స్థాపించినవే. బహుజనులకు ఇంత గా సేవ చేస్తున్న ఆయన బహుజను లకు రాజ్యాధికారమే తన లక్ష్యం అని



ఎప్పుడూ పునరుద్ఘాటిస్తారు. ఇన్ని సంస్థలకు అధిపతి ఐనా అందరివాడుగా ప్రతీ స్నేహా క్లబ్ మెంబర్‌కి అందుబాటులో ఉండే వినమ్ర శీలి ఆయన అంటూ కటికల శివ భాగ్యారావు జన్మదినోత్సవాన్ని మిగతా 2లో..



## మహా శివరాత్రి సందర్భంగా వేలంపాట



మధిర, ఫిబ్రవరి 10 ప్రజాపాలన : మధిర శివాలయం నందు రాబోయే మహా శివరాత్రి సందర్భంగా జైంట్ వీలు పాటు-9,20,000/-, లడ్డు ప్రసాదం-28,000/-, బుక్లెట్ పాట-70,000/- మరియు కొబ్బరి చిప్పల వేలంపాట-20,000/- నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాదయ శాఖ జిల్లా అధికారి మమత గారు మరియు ఈ.వో. పెద్ది సత్యనారాయణ, ఆలయ సిబ్బంది రాధమ్మ మరియు ప్రధాన అర్చకులు సత్యనారాయణ శర్మ మరియు పాలకమండ సభ్యులు పర్శ శ్రీనివాసరావు, బత్తుల శ్రీనివాసరావు, పబ్బతి రమేష్ గారు, ఆర్.గోపాలరావు గారు, గుండల రాధా గారు మరియు ఎస్.కోటేశ్వరరావు ఈ వేలంపాటను నిర్వహించారు.

## వికారాబాద్ బస్ డిపోకు కొత్త ఎక్స్‌ప్రెస్ బస్సులు వేయాలి

### ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 10 ( ప్రజాపాలన ) : వికారాబాద్ బస్ డిపోకు కొత్త ఎక్స్‌ప్రెస్ బస్సులు నడపాలని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ను కోరారు. బుధవారం ఎమ్మెల్యే, చేవెళ్ల ఎంపి డాక్టర్ రంజిత్ రెడ్డితో కలిసి తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ను కలిశారు. వికారాబాద్ బస్ డిపోకు కొత్తగా ఎక్స్ప్రెస్ బస్సులను మంజూరు చేయాలని, పాత బస్సులను మార్చాలని సూచించారు. అనంతగిరి ఘాట్ రోడ్డును ఎక్కడం, దిగడంలో గానీ బస్సులు మధ్యలోనే ఆగుతున్నాయని వివరించారు. ఎమ్మెల్యే చేసిన విజ్ఞప్తికి మంత్రి వెంటనే సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు.

## చిన్న నాగారంలోమందిర నిధి సేకరణ



నెల్లికుదురు ఫిబ్రవరి 10( ప్రజాపాలన )శ్రీ రామ జన్మభూమి అయోధ్య లో రామమందిర నిర్మాణానికి మండలంలోని చిన్న నాగారం లోబుధవారం శ్రీ రామ తీర్థ ట్రస్ట్ కు పలువురు స్వచ్ఛందంగా ఆర్ఎస్ఎస్ ప్రముఖ్ లుమునీశ్వర్, రమేష్ లకు నిధిసమర్పించుకున్నారు. స్థానిక ముత్యాలమ్మ తల్లి ఆలయంలోమొదట సర్పంచ్ గాయపు జయపాల్ రెడ్డి 1000 ఆర్యవైశ్య సంఘం నాయకులుమిత్తింటి బాలకృష్ణ రమ దంపతులురూ. 5000,మాలె రమేష్ రూ. 1000, వార్డు సభ్యులు బైరు శ్రీనివాస్ గౌడ్ రూ. 500,బైరు వైన్ శ్రీనివాస్ గౌడ్,గోపు చంద్రారెడ్డి కవితదంపతులతో పాటు పలువురు నిధి వితరణ చేసుకున్నాను. కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బైరు అశోక్ గౌడ్ ,బిజెపి జిల్లా మండల నాయకులు బైరు పటేల్ రవి గౌడ్,పంజాలదేవరాజుగౌడ్,రావుల రాజేష్ చారి,విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా నేత పోలోజు వ్యాకరణ చారి,మద్దెల కర్ణాకర్ గౌడ్ ,రైతుల చిన్న కుమార్ రెడ్డి,గుండ్ల శరత్ చంద్ర, చిర్ర బోయిన యాకన్న యాదవ్, బైరు ఉపేందర్ గౌడ్, మల్లేశం గౌడ్ ముత్యాల వెంకన్న పాల్గొన్నారు.

## కోవిడ్ యోధులకు టీకా




వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 10 ( ప్రజాపాలన ) : కోవిడ్ వాక్సినేషన్లో భాగంగా కరోనా ఫ్రంట్ లైన్ వర్కర్స్ గా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించిన పంచాయతీ రాజ్ శాఖలోని ఎంపీడీఓ ఆఫీస్ స్టాఫ్, గ్రామపంచాయతీ కార్యదర్శులు, గ్రామపంచాయతీ సఫాయి కార్మికులకు బుధవారం వికారాబాద్ సిహెచ్ సి లో కోవాక్సిన్ టీకా మొదటి డోస్ ను ఇవ్వడం జరిగిందని ఎంపిడిఒ సుభాషిణి తెలిపారు. టీకా తీసుకున్నవారిలో ఎంపీడీఓ సుభాషిణి, ఎంపీఓ నాగరాజు, సూపెరిండెంట్ చెన్నారెడ్డి, కార్యదర్శులు రాంరెడ్డి, కిషన్ రెడ్డి, శాహేందర్ రెడ్డి, రాములు వివిధ గ్రామాల గ్రామపంచాయతీ కార్మికులు వాక్సిన్ తీసుకోవడం జరిగింది. కరోనా సమయంలో ముందుండి విధులు నిర్వహించినందుకు ప్రతిఫలంగా ప్రభుత్వం మాకు ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు మున్ముందు ఎటువంటి పరిస్థితుల్లో అయిన దైర్యంగా విధి నిర్వహణకు ఎల్లవేళలా ముందుంటామన్నారు. అందరూ ఎటువంటి అపోహలకు తావులేకుండా టీకా తీసుకొని సురక్షితంగా ఉండాలని ఆకాక్షించారు.

# సేవకై జీవించు - సేవకై తపించు



మధిర, ఫిబ్రవరి 10 ప్రజాపాలన :పర్యావరణాన్ని కాపాడుదాం- ప్లాస్టిక్ ను నివారిద్దాంలిలిప్రకృతి రక్ష - మన ఇంటిల్లిపాది శ్రీరామరక్షలిలిమదిరి సేవా సమితి ఆధ్వర్యంలో ఈరోజు "పర్యావరణాన్ని కాపాడుదాం- ప్లాస్టిక్ నివారిద్దాం" అనే నినాదంతో ఈరోజు ప్లాస్టిక్ రహిత సంచులను ముఖ్య అతిధి గౌరవనీయులైన మధిర మండల రెవెన్యూ అధికారి డి సైదులు గారి తో ఆవిష్కరించి పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమం ఆచార్యులు శ్రీమాన్ శేషాచార్యులు గారి ఆశీర్వచనములతో, మధిర సేవా సమితి ఉపాధ్యక్షులు కోమటిడి శ్రీనివాసరావు గారి ఆర్థిక సహకారంతో అత్యంత నిరుపేదలకు, ప్రతిరోజు అనేక పనులకు అవసరమైనా సంచులు పేదలకు అందజేయడం జరిగింది. లిఈ సందర్భంగా సైదులు గారు మాట్లాడుతూ మధిర సేవా సమితి ద్వారా అనేక రకములైన సేవా కార్యక్రమాలు లాక్ డౌన్ లో చేయడం చాలా సంతోషమని తెలిపారు. మరియు సేవా సమితి వారు ప్రకృతిని కాపాడటంలో వారి వంతు గా చేపట్టడం చాలా అభినందనీయమని తెలియజేశారు. ఈ కార్యక్రమము మొదట నా చేత శ్రీకారం చుట్టడం చాలా సంతోషం అని తెలిపారు. కార్యక్రమంలో మధిర సేవా సమితి అధ్యక్షుడు శ్రీ పల్లపోతు ప్రసాదరావు మాట్లాడుతూ మరిన్ని సేవా కార్యక్రమాలు చేయుటలో మా కమిటీ ముందు ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కోమటిడి శ్రీనివాసరావు గారు, ప్రధాన కార్యదర్శి మిర్యాల కాశీ విశ్వేశ్వర రావు, కోశాధికారి లక్ష్మణ్ ,జనరల్ సెక్రటరీ చారు గుండ్లలక్ష్మీ నరసింహా మూర్తి, పబ్లిక్ రిలేషన్ చైర్మన్ జహంగీర్, గౌరవ సభ్యులు బసవరాజు వాసుదేవ రావు, పెద్దలు చిన్న జీయర్ స్వామి సేవకులు కర్లపాటి ఆదినారాయణ గారు, వీఆర్ఏ కోట నరేష్ కుమార్ పాల్గొన్నారు.

# నో మెనూ... పైసా వసూలు...!

### దంతాలపల్లి మీ సేవలో ఇష్టారాజ్యంగా పైసల వసూలు






మహబూబాద్ జిల్లా దంతాలపల్లి మండల కేంద్రం లోని మీసేవ కేంద్రం లో మెనూ పాటించకుండా నిరక్ష రాశ్యు లై న తెలియని అమాయక ప్రజలను మోసం చేస్తూ అధిక మొత్తం లో పైసలు వాసులు చేస్తున్న దంతాలపల్లి మీసేవ,మెనూ బోర్డు పెట్టకుండా వారు అడిగినంత ప్రజలు ఇవ్వవలిసిందే లేకుంటే నో సర్టిఫికెట్ దంతాలపల్లి మీసేవ యాజమాని గాంగర బోయిన లింగమూర్తి నిర్వాకం పై స్పెషల్ ఫోకస్ మీసేవ పై చర్యలు తీసుకోవాలని కోరుతున్న మండల ప్రజలు,ఎక్కువ పైసలు తీసుకొని అమాయకులను మోసం చెయ్యడమే కాక కులం ,ఆదాయము పలు ధ్రువీకరణ పత్రాల ను రోజులు రోజులు జరుపుతూ ప్రజలను ఇబ్బంది పెడుతూ, అక్రమంగా అధిక డబ్బులు వసూలు చేస్తున్న దంతాలపల్లి మీసేవ మరియు యాజమాన్యం పై చేర్యాలు తీసుకొని ,మీసేవ అనుమతి రద్దు చెయ్యాలని కోరుతున్న ప్రజలు....ఈ పరిస్థితిని పట్టించుకోని అధికారులు చోద్యం చూస్తున్నారని వాపోతున్నా బాధితులు

## ప్రమాదకరంగా మారిన రహదారుల వద్ద పనులు నిర్వహిస్తున్న రూరల్ పోలీసులు



మండల పరిధిలోని కాజీ పురం గ్రామం వద్ద అ రహదారి పైన గుంటలు ఏర్పడటంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించి గ్రామీణ ఎస్సై రమేష్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది అక్కడ ఉన్న గుంటను సరి చేయించే కార్యక్రమాన్ని నిర్వహించారు. మటూరు గ్రామం కు వెళ్లే దారిలో గుంటలను సరి చేయించారు. దెందుకూరు గ్రామం వద్ద రహదారిపై ఉన్న గుంటలను సరి చేయించే కార్యక్రమం నిర్వహించారు ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్న రహదారులను సరి చేయించడం కోసం చర్యలు తీసుకోవడం జరిగిందని గ్రామీణ ఎస్సై రమేష్ కుమార్ తెలిపారు

# నల్గొండ జిల్లా పంచాయతీలకు కేసీఆర్ వరాలు

(మొదటి పేజీ తరువాయి)

మంజూరు చేస్తామని తెలిపారు. సీఎం ప్రత్యేక నిధి నుంచి వాటిని విడుదల చేస్తామని.. గురువార మే ఉత్తర్వులు జారీ చేస్తామని కేసీఆర్ ప్రకటించారు. త్వరలోనే అర్హులైన వారికి పించన్లు, రేషన్ కార్డులు మంజూరు చేస్తామని తెలిపారు. నెల్లికల్లు, చింతలపాలెం పరిధిలోని భూముల వివాదాన్ని రెండు మూడు రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

ఎత్తిపోతల పథకాలు పూర్తిచేయకపోతే ఓట్లు అడగం..

''నల్గొండ అనాదిగా చాలా నష్టపోయిన జిల్లా. ఏ నాయకుడూ, ముఖ్యమంత్రీ పట్టించుకోలేదు. గతంలో హుజూర్‌నగర్ ఎన్నిక జరిగినప్పటి నుంచి నిరంతరం నా దృష్టికి సమస్యలు వస్తున్నాయి. హౌరూ. 2,500కోట్లతో ఎత్తిపోతల పథకాలు మంజూరు చేశాం. ఏడాదిన్నరలోపు వాటిని పూర్తిచేసి నీరందిస్తాం. సాగర్ ఎడమ కాల్వ కింద ఒక్క ఎకరా కూడా ఎండిపోకుండా చర్యలు తీసుకుంటాం. హౌతెరాస వీరుల పార్టీ.. వీపు చూపించే పార్టీ హౌకాదు. నేను మాటిస్తున్నా.. నేతలు పూర్తి చేయాలి. ఎత్తిపోతల పథకాలు పూర్తిచేసి అందించకపోతే వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడగం. పార్టీ నేతలు ఎక్కడికక్కడ సహకరించి ఎత్తిపోతల పథకాలు ఏడాదిన్నరలోపే పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలి. రైతులకుహౌఅవసరమైతేహౌగోదావరి నీళ్లు పెద్దదేవలపల్లికి తీసుకొచ్చి కృష్ణా-గోదావరి నదులను అనుసంధానం చేసి వారి బాధలు తీరుస్తాం. గిరిజనుల పోడుభూముల సమస్యను త్వరలో పరిష్కరిస్తాం. నాతో పాటు ఉద్యమాల్లో పాల్గొన్నహౌనోముల నర్సింహయ్య నా పక్కన లేకపోవడం బాధగా ఉంది" అని కేసీఆర్ అన్నారు.

కాంగ్రెస్‌కు తెలంగాణ పేరు కూడా ఉచ్చరించే అర్హత లేదు

దిల్లీలో నామినేట్ చేస్తే వచ్చే ప్రభుత్వం తమది కాదని కేసీఆర్ అన్నారు. మిషన్ భగీరథ కింద ఇంటింటికీ నల్లా ఇవ్వకపోతే ఓట్లు అడగబోమని చెప్పామని.. మాట నిలబెట్టుకున్నామన్నారు. ఇప్పుడు కూడా అదే పద్ధతిలో ఎత్తిపోతల పథకాలు పూర్తిచేసి ఆచరించి చూపుతామని చెప్పారు. "నల్గొండ చైతన్యవంతమైన ప్రజానీకం ఉన్న జిల్లా. ప్రజలంతా వాస్తవాలు గమనించిహౌన్యాయమైన తీర్పు చెప్పాలి. ఎన్నికలు వచ్చినా.. ఇంకో సందర్భం వచ్చినా చక్కటి విచక్షణతో ఆలోచించాలి. అలాంటప్పుడే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది.. మంచి ఫలితాలు వస్తాయి. తద్వారా ప్రజలకు లాభం చేకూరుతుంది. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ పేరు కూడా ఉచ్చరించే అర్హత లేదు. తెలంగాణను కరవు పాల్జేసిందెవరు? రైతులు ఆత్మహత్యలు చేసుకునేలా చేసిందెవరు? గులాబీ జెండా ఎందుకు పుట్టాల్సి వచ్చింది? అనేది ఆలోచించాలి.

ప్రాజెక్టులన్నీ ఆంధ్రాకు అనుకూలంగా కడుతుంటే నోరు మెదపలే..

పదవులు, పైరవీల కోసం కాంగ్రెస్ పార్టీ ప్రజలను బలిపెట్టింది. ఆనాడు జరిగింది వంచన. దీనికి మూగనోము వహించింది కాంగ్రెస్ నేతలు కాదా? ప్రజలకు వారు సమాధానం చెప్పాలి. ప్రాజెక్టులన్నీ ఆంధ్రాకు అనుకూలంగా కడుతుంటే నోరు మెదపలేదెందుకు? తెలంగాణ ఉద్యమం జరిగేటప్పుడు కూడా ముందుకు రాలేదు. తెలంగాణకు ఒక్క రూపాయి కూడా ఇవ్వనంటూ అసెంబ్లీలో అప్పటి సీఎంహౌకిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడితే ఒక్క కాంగ్రెస్ నేత కూడా అలా ఎలా మాట్లాడతారని నిలదీయలేదు.. రాజీనామా చేయలేదు. ఇప్పుడు పొలంబాట, పోరుబాట అంటూ మాట్లాడుతున్నారు.

విం షన్

కాకతీయను కమీషన్ల కాకతీయ అంటారా? మీరు కట్టిన నాగార్జున సాగర్‌లో కమీషన్లు తీసుకున్నారా? దానికి ఒప్పుకుంటారా? ప్రజాస్వామ్యంలో ప్రజలు మౌనంగా ఉంటే కాదు. ఫ్లోరైడ్ సమస్యహౌనల్గొండ జిల్లాలో ఒక తరాన్ని నాశనం చేసింది. నాడుహౌఒక్కరైనా మాట్లాడారా? నేడు వందశాతం ఫ్లోరైడ్ భూతాన్ని తరిమేశాం'' అని కేసీఆర్ పేర్కొన్నారు.

## జూబ్లీహిల్స్ నియోజకవర్గ శాలివాహన సంఘం(కుమ్మరి) అధ్యక్షులు ఎస్. బి.రాములుకు అభినందనలు



హైదరాబాద్: జూబ్లీహిల్స్ నియోజకవర్గ శాలివాహన సంఘం(కుమ్మరి) అధ్యక్షులు శ్రీ ఎస్. బి.రాములు గారికి అఖిల్ భారతీయ ప్రజాపతి మహాసంఘ్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ గా ఎన్నిక కావడం జరిగింది. చిన్న వయసు లో ఇటువంటి పదవి దక్కడం అరుదైన రికార్డ్ గా చెప్పవచ్చు. రాములు గారి చేసిన కృషి ఫలితం ఈ పదవికి ఎంపిక చేయడం జరిగింది. ఎంతో మందికి వారు సామాజికంగా , ఆర్థికంగా, బలోపేతం చేస్తూ. శాలివాహనుల అభివృద్ధి కొరకు పాటుపడుతూ ఎంతో మందికి తన వంతు సహకారం అందిస్తునందుకు దక్కిన గౌరవంగా చెప్పవచ్చు . ఈ సందర్బంగా రాష్ట్ర శాలివాహన సంఘం నాయకులు,సభ్యులు వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేసారు.

## అసెంబ్లీలో లేవనెత్తుతాం: జీవన్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

కార్పొరేట్ పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవసాయ చట్టాలు చేశారని మండిపడ్డారు. భవిష్యత్‌లో వ్యవసాయ రంగం సంక్షోభంలో చిక్కుకు పోనుందని ఆందోళన వ్యక్తం చేశారు. అక్రమ బాగోతాలు బయటకు వస్తాయనే భయంతో కేసీఆర్ కేంద్ర ప్రభుత్వానికి లొంగిపోయారని చెప్పారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేయలేదని, ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. ఇప్పుడు కొనుగోలు కేంద్రాలను ఎత్తేయాలని చూస్తే సహించేది లేదన్నారు. విత్తన రాయితీ, రుణాలు ఇవ్వకుండా రైతు బంధుతో కేసీఆర్ మోసం చేస్తున్నాడని జీవన్ రెడ్డి ఆరోపించారు.

# వారి మధ్య తేడా తెలుసుకోవాలి:మోదీ

(మొదటి పేజీ తరువాయి)

టోల్ ప్లాజాలను పని చేయనివ్వకపోవడం, టెలికాం టవర్లను ధ్వంసం చేయడం పవిత్ర ఆందోళన అవుతుందా? అని నిలదీశారు. 21వ శతాబ్దంలో వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సవాళ్లను 18వ శతాబ్దంనాటి ఆలోచనలతో పరిష్కరించడం సాధ్యం కాదని మోదీ చెప్పారు. మనం దీనిని మార్చాలని స్పష్టం చేశారు. జీవించే హక్కును ఇవ్వని పేదరికం చక్రబంధంలో రైతులు మగ్గిపోవాలని ఎవరూ కోరుకోరని తెలిపారు. రైతులు ఇతరులపై ఆధారపడకూడదని తాను గట్టిగా భావిస్తున్నట్లు తెలిపారు. రైతులు ఇతరులపై ఆధాపడవలసిన అవసరం లేకుండా చేయవలసిన బాధ్యత మనకు ఉందన్నారు. ఎవరు అడిగారని చట్టాలు చేస్తున్నారనే వాదనను తీసుకొస్తున్నారని, అంగీకరించడమైనా, తిరస్కరించడమైనా ప్రజల చేతుల్లోనే ఉంటుందని, దీనిలో నిర్బంధం ఏమీ లేదని మోదీ అన్నారు. వరకట్నానికి వ్యతిరేకంగా చట్టం చేయాలని ఎవరూ అడగలేదన్నారు. అయినప్పటికీ దేశం ప్రగతి సాధించడం కోసం ఆ చట్టాన్ని అమల్లోకి తెచ్చినట్లు తెలిపారు. ట్రిపుల్ తలాక్, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా చట్టాలను దేశాభివృద్ధి కోసమే చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం గురించి మాట్లాడుతూ, ప్రభుత్వ రంగం అవసరమేనని, అయితే అదే సమయంలో ప్రైవేటు రంగం పాత్ర కూడా ముఖ్యమైనదేనని చెప్పారు. టెలికాం, ఫార్మా వంటి ఏ రంగాన్ని చూసినా, ప్రైవేటు రంగం పాత్ర మనకు కనిపిస్తుందన్నారు. మానవాళికి భారత దేశం సేవలందించగలుగుతోందంటే, దానికి కారణం ప్రైవేటు రంగం కూడానని వివరించారు.

# పల్లా ఆమరణ నిరాహార దీక్షలు

**విశాఖపట్నం ఫిబ్రవరి 10** : విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదం తో విశాఖ జిల్లా టీడీపీ పార్లమెంటరీ అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు ఆమరణ నిరాహార దీక్షలు చేపట్టానని అన్నారు. గాజువాక పార్టీ ఆఫీస్ వద్ద చేపట్టిన దీక్షలలో భాగంగా ఆయన ఈ ప్రకటన చేశారు. ప్రభుత్వరంగ స్టీల్ ప్లాంట్ ను సాధించుకునే వరకు దీక్షను విరమించేది లేదని ఆయన తెలిపారు. పల్లా శ్రీను దీక్షకు టీడీపీ సీనియర్ నాయకులు బుద్ధ వెంకన్న, దువ్వారపు రామారావు, మాజీ ఎమ్మెల్యే బండారు సత్యన్నారాయణ, ఎమ్మెల్యేలు గణబాబు, వెలగపూడి రామకృష్ణబాబు, భరత్ కుమార్, సంఘీభావం తెలియజేస్తూ ప్రశంగించారు. ఈ కార్యక్రమం లో మాజీ వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థులు పల్లా శ్రీనివాస్, గంధం శ్రీను, మహమ్మద్ రఫీ, స్టీల్ ప్లాంట్ యూనియన్ నాయకులు విల్లా రామ్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇంట్లో వాళ్ళకే జగన్ వెన్నుపోటు పొడిచారు: చంద్రబాబు

**అమరావతి ఫిబ్రవరి 10 :** వైఎస్ షర్మిల పార్టీ ఏర్పాటు చేస్తున్నారన్న వార్తలపై టీడీపీ అధినేత చంద్రబాబు స్పందించారు. పార్టీ పెడుతున్నానని షర్మిల చెబుతుంటే.. ఏ2 మాత్రం లేదంటున్నారని చంద్రబాబు వ్యాఖ్యానించారు. మీడియాతో బుధవారం మాట్లాడుతూ..ఇంట్లో వాళ్ళకే జగన్ వెన్నుపోటు పొడిచారని ఎద్దేవా చేశారు. బాబాయ్ హత్య ఇంకా తేల్చ లేదని విమర్శించారు. విజయసాయి రెడ్డి వ్యాఖ్యలకు సంబంధించిన ఓ వీడియో ప్లే చేశారు. ఆనాడు జగనన్న వదిలిన బాణం విశ్వసనీయత ఏమైందన్నారు. విశ్వసనీయత గురించి మాట్లాడే జగన్.. షర్మిల పార్టీ పెట్టడంపై స్పందించాలన్నారు. అప్పుడు సీబీఐ కావాలని డిమాండ్ చేసిన జగన్.. ఇప్పుడు వద్దు అంటున్నారన్నారు. బాబాయ్‌ని చంపిన వారితో కలిసిన వ్యక్తి జగన్ అని ఆరోపించారు. నాడు వివేకా కూతురు... నేడు షర్మిల పోరాడుతున్నారని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

## ఘనంగా స్నేహాసంస్థల చైర్మన్, బహుజనుల శ్రేయోభిలాషి

# డా.కటికల శివ భాగ్యారావు జన్మదిన వేడుకలు



(మొదటిపేజీ తరువాయి)

ఒక పండుగలా స్నేహా క్లబ్ సభ్యులు, డైరెక్టర్‌లు, స్నేహ సంస్థల సిబ్బంది జరుపుకోవడం విశే షం. ఈ కార్యక్రమంలో స్నేహా సంస్థల డైరెక్టర్ ఆరేపల్లి రాజేం దర్ మాట్లాడుతూ ఐ ఆర్ ఎస్ లాంటి దేశంలో అత్యున్నతమైన ఉద్యోగానికి విఆర్‌ఎస్ ఇచ్చి బహుజనుల ఐక్యతకై, అభివృద్ధికై పలు సంస్థలను స్థాపించి బహుజనులను యజమానులుగా చూడాలన్న తలంపుతో స్నేహా సంస్థలను స్థాపించిన శివ భాగ్యారావు ధన్య జీవులు అన్నారు. 26న తెలంగాణలో నిర్వహించే మాక్ అసెంబ్లీని విజయవంతం చేయడంలో అందరూ శివ భాగ్యారావుకి సహకారాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు. స్నేహా సం స్థల డైరెక్టర్,తెలంగాణ సమాజ్ వాది పార్టీ కన్వీనర్ భీంరావు మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలలో బహుజనులందరికి దిశానిర్దేశం చేసేలా శివ భాగ్యా రావు పాటుపడుతున్నారన్నారు. మాస్టర్ కీ (అంబేద్కర్)ఛానల్ మేనేజింగ్ డైరెక్టర్ జె బి రాజు మాట్లాడుతూ బహుజనులను ధనికులుగా చేయాలన్న తలంపుతో నిరంతర శ్రామికునిగా రోజుకు 18 గంటలు శ్రమిస్తున్న శివ భాగ్యా రావు ఆశయాలు సిద్దించాలన్నారు. ఆయన లక్ష్యం బహుజనులకు రాజ్యాధికారం సాకారమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. స్నేహా సంస్థల డైరెక్టర్ శ్యామ్ సుందర్ మాట్లాడుతూ స్నేహా క్లబ్ ప్రారంభం లో శివ భాగ్యారావుని వీడిన వారు మళ్ళీ ఆయన బహుజనుల ఐక్యతకు, అభివృద్ధికి దృఢసంకల్పంతో బహుజనులకు రాజ్యాధికారం దక్కాలనే యజ్ఞములో ఆయన వెంట నడుస్తున్నారన్నారు. చివరగా మాట్లాడిన స్నేహా సంస్థల చైర్మన్ కటికల శివ భాగ్యారావు తన పుట్టిన రోజును ఇలా బహుజనుల వేడుకగా చేసిన ఆరేపల్లి రాజేందర్, భీంరావ్, వెంకటేశ్వర్లు తదితరులందరు డైరెక్టర్లకి ధన్యవాదాలు తెలిపారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు జైభీములు తెలియజేసారు. తన వయసు గురించి ఛలోక్తి విసిరిన మాస్టర్ కీ టీవీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జె.బి.రాజు కు సమాధానంగా తను ఎప్పుడైతే పనిచేయడం మానేస్తానో అప్పుడే నా వయసు ఒకటిగా లెక్కవేసుకోవచ్చని సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు స్నేహా సంస్థల డైరెక్టర్లు రాచమల్ల శ్యామ్ సుందర్,డాక్టర్ ఎన్. వెంకటేశ్వర్లు, డాక్టర్. ఓ. నాగేశ్వరరావు, నేరేళ్ల కోటేశ్వరరావు, ఎస్.రామకృష్ణ, జి.కెన్నిబాబు,ఆరేపల్లి రాజేందర్, డి.దేవదాసు, నేరేళ్ల సత్యనారాయణ, కుసుమ భోగరాజు,పర్లపల్లి నారాయణతో పాటు పలువురు మాస్టర్ కీ ఛానల్ డైరెక్టర్లు పూల బొకేలతో శుభాకాంక్షలు తెలిపారు. పలువురు వక్తలు పాల్గొని ప్రసంగించారు.



## మొదటి దశ పంచాయతీ పోరు ప్రశాంతం



**చేబ్రోలు, :** మొదటి దశ పంచాయతీ పోరు చెదురుముదురు సంఘటనలు మినహా ప్రశాంతంగా ముగిసింది మనలో మొత్తం 13 పంచాయతీలు గానూ 9 పంచాయతీలు వైసిపి కైవసం చేసుకోగా మిగిలిన నాలుగు పంచాయతీలు టిడిపి దక్కించుకున్నది అయితే గుంటూరు జిల్లాలోని రెండో మేజర్ పంచాయతీ అయినా చేబ్రోలు లో సుమారు 20 వేల ఓటర్లు కలిగి ఉన్నారు అయితే ఈ నెల 9న జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలలో వైసిపి, టిడిపి, జనసేన, వైసీపీ రెబల్ మొత్తం నలుగురు అభ్యర్థులు పోటీ పడగా వైసీపీ అభ్యర్థి అయినటువంటి అత్తోట వినీత రాణి సుమారు 1500 ఓట్లతో విజయాన్ని సొంతం చేసుకున్నారు అనంతరం ఎన్నికల అధికారి నుంచి క్లారిఫికేషన్ ఫామ్ కూడా తీసుకున్నారు అనంతరం బాణాసంచా పిలుస్తూ పెద్ద ఎత్తున వైసిపి కార్యకర్తలతో, నాయకులతో చేబ్రోలు గ్రామ పురవీధులలో భారీ ఊరేగింపుతో జిందాబాద్ లు కొడుతూ ఓటు వేసిన వారికి అభినందనలు తెలుపుతూ కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు

## అపరాలు పైరు పరిశీలించిన శాస్త్రవేత్తలు



**పొన్నూరు, :** రైతులు రబీ పంటలుగా వేసిన మినుము,పెసర తదితర అపరాలు పైరుకు ప్రస్తుతం తల మాడు తెగులు, వివిధ రకాలైన పురుగులు ఆశించి ఉన్నందున సస్యరక్షణ చర్యలు తప్పనిసరి అని శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు సూచించారు. బుధవారం పొన్నూరు మండలంలోని ములుకుదురు గ్రామంలో అపరాలు పైరులను పరిశీలించారు. పరిశీలించిన వారిలో గుంటూరు జిల్లా డాట్ సెంటర్ శాస్త్రవేత్త డాక్టర్ నగేష్,సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శివన్నారాయణ, పొన్నూరు డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు సి హెచ్.తిరుమలాదేవి, మండల వ్యవసాయ అధికారి బి.ఆడంబాబు తదితరులు రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పైరుకు తల మాడు తెగులు,తామరపురుగు,తదితర పురుగులు ఆసించి ఉన్నాయన్నారు. వాటి నివారణకు అవసరమైన మందులను వాటిని పిచికారీ చేసే విధానాన్ని రైతులకు వివరించారు.

## జనసేన పార్టీ సర్పంచ్ అభ్యర్థి నామినేషన్



**రాజుపాలెం :** సత్తెనపల్లి నియోజకవర్గం రాజుపాలెం మండలంలోని అంచులవారిపాలెం గ్రామం నుంచి సర్పంచ్ అభ్యర్థి గా నామినేషన్ దాఖలు చేసిన సత్తెనపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు తోట.నర్సయ్య. నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు తవిటి. భవన్నారాయణ ,దార్ల.శ్రీనివాస్ , కేదారి.రమేష్, రాజుపాలెం మండల, అంచులువారిపాలెం గ్రామ శ్రేయోభిలాషులు, జనసేన పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ రద్దు చేయాలి

**నరసరావుపేట, :** నకరికల్లు మండల కేంద్రమైన నకరికల్లులో “నేటియువత” గ్రూపు సభ్యుల సమావేశం బుధవారం జరిగినది. ఈ సమావేశంలో గ్రూపు సభ్యులు మాట్లాడుతూ ఆంధ్రుల కల్పతరువు విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కేంద్రప్రభుత్వం ప్రైవేటీ కరణపై తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసారు. వారు మాట్లాడుతూ బడ్జెట్ లో ఆంధ్రాకు ఎప్పుడూ అన్యాయం జరుగుతుందని,రాష్ట్ర విభజన సమయంలో మేము అధికారంలోకి వస్తే ఆంధ్రా అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తామని చెప్పిన బిజెపి యేరు దాటాకా బోడి మల్లన్న లాగా ప్రవర్తిస్తుందని మండిపడ్డారు. ప్రత్యేక హోదా ఇస్తామని బిజెపి ఇవ్వడం సాధ్యం కాదని వంకలు చెపుతున్నదని,అన్ని వస్తువులను జి.ఎస్.టి.లో చేర్చి పెట్రోల్, డీజిల్ ను మాత్రం చేర్చకుండ సామాన్యుడి నడ్డి విరుస్తుందని,మొన్నటి కరోనా విపత్తుతో అతలాకుతలం అయిన ప్రజలు ప్రస్తుతం నింగికెగిసిన నిత్యావసర ధరలతో మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. నేటియువత ఏ పార్టీకి వ్యతిరేకం కాదని కేవలం ప్రజా సమస్యలపై మాత్రమే పోరాడుతుందని తెలిపారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలమంది రోడ్డున పడతారని కనుక కేంద్ర ప్రభుత్వం పునరాలోచించి విశాఖ ఉక్కు కర్మాగారంను ప్రభుత్వ పరం చేయాలని లేని యెడల నేటియువత గ్రూపు తరపున కుల,మత,వర్గ,రాజకీయ బేధాలు లేకుండా అందరిని కలుపుకొని పోరాటం చేస్తుందని హెచ్చరించారు.

## నామినేషన్ కేంద్రాల వద్ద 144 సెక్షన్

**వెంకటగిరి ఫిబ్రవరి 10 (ప్రజాపాలన) :** నెల్లూరు ఆర్డీఓ హుస్సేన్ ఆదేశాల మేరకు మండలంలోని నామినేషన్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని స్థానిక ఎస్.ఐ కోటిరెడ్డి అన్నారు. నామినేషన్ కేంద్రాల వద్ద గుంపులుగా వుండరాదన్నారు. అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నామినేషన్ వేసేందుకు వచ్చిన వారికి పార్టీలకతీతంగా వరుస క్రమంలో టోకెన్ లు ఇచ్చి నామినేషన్ పత్రాలను పరిశీలించిన తరువాతరిటర్నింగ్ అధికారి వద్దకు పంపేలా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.

## వద్దన్నా గెలిచేసింది?

**నరసాపురం ఫిబ్రవరి 10 (ప్రజాపాలన) :** అదృష్టం కలిసి వస్తే మనం ఎక్కడ ఉన్నా అదృష్టం తలుపు తట్టింది నిన్న జరిగిన పంచాయతీ ఎన్నికల్లో పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం మండలం చిట్టవరం గ్రామానికి చెందిన కృష్ణవేణి అనే మహిళకు వై ఎస్ ఆర్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ పదవి దక్కింది. రాజకీయాల్లోకి రాను అని మొరపెట్టుకున్న కేవలం దమ్మీ క్యాండెట్ గా నామినేషన్ వేయించారు ఎన్నికల ప్రచారంలో పాల్గొనకపోయినా అభ్యర్థి పై వార్డు ప్రజలు ఈ ఓటేసి గెలిపించారు ఈమెకు వైస్ ప్రెసిడెంట్ పదవి దక్కింది అదృష్టం కలిసి వస్తే ఇలాగే ఉంటుందేమో.

ప్రజాపాలన

సంపాదకీయం

గురువారం 11, ఫిబ్రవరి 2021

# నల్లగొండ నేడు నీల్లకుండ !

దాదాపు 3000 కోట్ల రూపాయల వ్యయంతో సంకల్పించిన నెల్లికల్లు ఎత్తిపోతల పథకాలతో ఉమ్మడి నల్లగొండలోని ప్రతి ఎకరా సస్యస్యామలం కానున్నది. తెలంగాణలో స్వయం పాలనను ప్రారంభించుకున్నంక, ఉమ్మడి నల్లగొండ దిశ మారింది, దశ తిరిగింది. బీడుపడ్డ భూములు, సర్కారి తుమ్మలు, ఫ్లోరైడ్ భూతాలు... నల్గొండ జిల్లా అంటే మొన్నటిదాకా యాదికి వచ్చేవి అవే. కానీ నేడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. తెలంగాణలో స్వయం పాలనను ప్రారంభించుకున్నంక, ఉమ్మడి నల్గొండ జిల్లా దిశ మారింది, దశ తిరిగింది. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆరున్నర ఏండ్ల పాలనలో నల్లగొండ నీల్లకుండగా, అన్నపూర్ణగా అలరారుతోంది. ఉమ్మడి నల్గొండ జిల్లా ఎగువన గోదావరి, దిగువన కృష్ణా, నడుమ మూసి నదుల జలాలతో సస్యశ్యామలం కాబోతోంది. ఇప్పటికే కాళేశ్వరం జలాలు చివరి ఆయకట్టు అయిన కరువు సీమలో సవ్వడి చేస్తున్నయి. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా భువనగిరి సమీపంలో నిర్మిస్తున్న బస్వాపూర్ ప్రాజెక్టు పూర్తి కావచ్చింది. వచ్చే వానకాలం సాగు వరకు ప్రాజెక్టులో గోదావరి జలాలను నిల్వ చేయనున్నారు. బస్వాపూర్ ప్రాజెక్టుతో భువనగిరి, ఆలేరు నియోజకవర్గాలకు పుష్కలంగా సాగునీరు అందనుంది. ఇక ఎస్సారెస్పీ కాలువతో తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ నియోజకవర్గాలు ఇప్పటికే కళకళలాడుతున్నాయి. ఎస్సారెస్పీ కాలువలు నిర్మించి దశాబ్దాలు అవుతున్నా ఏనాడు నీళ్లు పారలేదు. కాని కేసీఆర్ జల సంకల్పంతో తెలంగాణ వచ్చిన మూడేళ్లలో వరద కాలువ నిత్యం సెలయేటిని తలపిస్తున్నది. ఎండిన బీల్లు బంగారి పంటలను పండిస్తూ అందరినీ అబ్బుర పరుస్తున్నాయి. నకిరేకల్ నియోజక వర్గ పరిధిలో నిర్మితమైన మూసీ ప్రాజెక్టును నాటి పాలకులు గాలికి వదిలేయడం వలన నీళ్లు గతంలో వృధాగా పోయేవి. కేసీఆర్ సర్కార్ డ్యామును పరిరక్షించింది.

దశాబ్దాలుగా పెండింగులో ఉన్న బునాదిగాని కాల్వ, ధర్మారెడ్డి కాల్వలను నిర్మించి భువనగిరి నియోజకవర్గంలోని వేలాది ఎకరాలకు సాగునీరు అందిస్తున్నారు. మూసీ పటిష్టతతో నకిరేకల్ నియోజకవర్గానికి సాగునీటి కొరత తీరింది. కృష్ణా జలాలను గతంలో ఎప్పుడూ లేనంత వినియోగించుకుంటున్నాం. నాగార్జున సాగర్ కాల్వలను అధునీకరించడంతో చివరి ఆయకట్టు వరకు నీరు అందుతోంది. కృష్ణా జలాలు పుష్కలంగా వస్తుండటంతో నల్గొండ, నాగార్జున సాగర్, మిర్యాలగూడ, హుజూర్ నగర్ నియోజకవర్గాలు పచ్చబడుతున్నయి. డిండి ప్రాజెక్టుతో దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలకు నీటి కొరత తీరబోతోంది. కిష్టంరాంపల్లి, చర్లగూడం రిజర్వాయర్లు వేగంగా నిర్మితమవుతున్నాయి. ఈ రెండు రిజర్వాయర్లు సిద్ధమైతే ఉమ్మడి నల్గొండ జిల్లాలోని ప్రతి అంచుకు నీళ్ల అందించినట్టే. నేడు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించనున్న నెల్లికల్లు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగర్ నియోజకవర్గం జలకళను సంతరించుకోనున్నది. మొత్తంగా దాదాపు 3000 కోట్ల రూపాయల వ్యయంతో సంకల్పించిన నెల్లికల్లు ఎత్తిపోతల పథకాలతో ఉమ్మడి నల్లగొండలోని ప్రతి ఎకరా సస్యస్యామలం కానున్నది. అన్ని ప్రాజెక్టులకు సంబంధించిన శంఖుస్థాపన నేడు నెల్లికల్లులో కేసీఆర్ చేతుల మీదుగా జరుగుతుండడం చారిత్రక సందర్భం. ఫ్లోరైడ్ భూతం కోరల్లో చిక్కుకుపోయిన నల్లగొండ జిల్లా బిడ్డల గోస చూసి ఉద్యమ సమయంలో కన్నీళు పెట్టిన కేసీఆర్ అధికారంలోకి వచ్చిన వెంటనే మిషన్ భగీరథ పథకాన్ని మొట్టమొదట మునుగోడు నియోజకవర్గం నుంచే ప్రారంభించారు. ఇప్పుడు ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాల్లోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు వస్తోంది. ఫ్లోరైడు రహిత రాష్ట్రంగా తెలంగాణను మార్చాలనే కేసీఆర్ కల కొద్ది కాలంలోనే నెరవేరింది. నల్గొండ జిల్లా ఫ్లోరైడ్ భూతాన్ని జయించింది. తెలంగాణలో ఫ్లోరిన్ పీడ విరగడైందని పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కృష్ణా జలాలు, మిషన్ భగీరథ పథకం ఫలితమే ఈ పీడ విరగడకు కారణమని కూడా తెలిపింది. విద్యా వైద్య రంగాల్లో సైతం నల్లగొండ జిల్లా అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. నల్గొండ జిల్లాను మూడు జిల్లాలుగా మార్చడంతో కొత్త జిల్లాలతో భూముల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. నల్గొండ, సూర్యాపేటలో మెడికల్ కాలేజీలు రావడంతో ప్రజలకు వైద్య సేవలు పెరిగాయి. భువనగిరి జిల్లాకు ఎయిమ్స్ వచ్చింది. గురుకులాలతో విద్యార్థులకు అత్యుత్తమ విద్య అందుతోంది. తెలంగాణ వచ్చిన తర్వాత డ్రాపవుట్స్ భారీగా తగ్గాయని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. మంత్రి కేటీఆర్ దూరదృష్టితో దండు మైలారంలో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటైంది. వందలాది పరిశ్రమలు అక్కడ కొలువవుతున్నాయి. స్థానిక మంత్రి జగదీశ్వర్ రెడ్డి నిరంతర పర్యవేక్షణతో యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణ పనులు తుది దశకు చేరాయి. రాష్ట్రానికి విద్యుత్ వెలుగులు అందించే కేంద్రంగా నల్గొండ నిలవబోతోంది. ఇక, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యాదాద్రి నరసింహస్వామి ఆలయ పునర్నిర్మాణం పనులు తుది దశకు చేరుకున్నాయి. ఆలయ ప్రారంభోత్సవం సిఎం చేతుల మీదుగా అతి త్వరలోనే జరుగనున్నది. అన్ని రంగాల్లో నల్లగొండను అభివృద్ధి చేస్తున్న కేసీఆర్‌కు, వారి కుటుంబానికి యాదాద్రి నారసింహుని ఆశీర్వాదాలు ఎల్లవేళలా ఉంటాయి. ఆ దేవదేవుని దీవెనలతో సిఎం కేసీఆర్ పదికాలాల పాటు సల్లగుండాలని నల్లగొండ ప్రజలు మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నారు.

# నిరంకుశ వ్యతిరేక విశాల ఐక్యత నేటి కర్తవ్యం

కమ్యూనిస్ట్ ఉద్యమం వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్టు) పొలిట్ బ్యూరో సభ్యులు ప్రకాశ్ కరత్ 'ఫ్రంట్‌లైన్' పత్రిక ప్రత్యేక ముఖాముఖిలో ... భారత దేశంలో సామాజిక మార్పు కోసం కమ్యూనిస్టులు పోషించిన పాత్ర, కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర, గుణపాఠాలు, పార్లమెంటరీ అనుభవాలు, కమ్యూనిస్టుల ముందున్న సమకాలీన సవాళ్ళ గురించి చెప్పారు. వాటిలోని కొన్ని ముఖ్యాంశాలు...

దేశంలో అత్యంత బలమైన కమ్యూనిస్టు పార్టీ నాయకునిగా, భారతదేశంలో సామాజిక, రాజకీయ మార్పు కోసం కమ్యూనిస్టు ఉద్యమం చేసిన సేవలను మీరు ఏ విధంగా చూస్తారు ?

రెండు చారిత్రక సంఘటనల ఫలితమే భారత కమ్యూనిస్టు ఉద్యమం. ఒకటి, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా 'సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటం', రెండు, 1917లో రష్యాలో విజయవంతమైన 'అక్టోబర్ విప్లవ' ప్రభావం. 1921లో అహ్మదాబాద్‌లో జరిగిన ఏఐసిసి సదస్సులో 'సంపూర్ణ స్వాతంత్ర్యం' నినాదాన్ని మొదటిసారి లేవనెత్తింది కమ్యూనిస్టులే. కార్మికులకు, రైతులకు వర్గ ప్రాతిపదికన ఏర్పడిన సంఘాలకు మార్గదర్శకత్వం వహించింది, స్వాతంత్ర్య పోరాట కాలంలో 'స్వరాజ్యం' అంటే భారతదేశ ప్రజలు ఆర్థిక, సామాజిక విముక్తితో పాటు పొందే రాజకీయ స్వాతంత్ర్యం అనే పూర్తి చిత్రాన్ని ఇచ్చింది కూడా భారత కమ్యూనిస్టు పార్టీనే. స్వాతంత్ర్య సాధన కోసం, బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి, దానికి దేశీయంగా మద్దతు ఇస్తున్న యువరాజులు, జమీందార్లు, ఫ్యూడల్ భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉంటుందనే అవగాహన నుంచి ఉద్భవించిన ఫ్యూడల్ వ్యతిరేక పోరాటంతో సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాన్ని మిళితం చేయడం కమ్యూనిస్టులు చేసిన మరొక విశేషమైన కృషి. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, తెబాగా పోరాటం, పున్నప్ర వాయలార్ పోరాటం, దేశంలో వివిధ ప్రాంతాల్లో జరిగిన భూస్వామ్య వ్యతిరేక పోరాటాలలో కమ్యూనిస్టులు పోషించిన నాయకత్వ పాత్రను రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో ఉవ్వెత్తున ఎగసిన భారీ ఫ్యూడల్ వ్యతిరేక పోరాటాలు చూశాయి. జమీందారీ వ్యవస్థ రద్దు, భూసంస్కరణలు, సీలింగ్ కంటే మించి ఉన్న భూమిని భూమి లేని నిరుపేదలకు పంచాలని, కౌలు రైతుల హక్కులు, ఇతర అనేక సమస్యలను కమ్యూనిస్టు పార్టీ ఒక జాతీయ వేదిక పైకి తీసుకువచ్చిన తీరును, స్వాతంత్ర్యం సాధించిన తరువాత ఫ్యూడల్ వ్యతిరేక ఎజెండా గమనించింది. కమ్యూనిస్టులు ప్రజాస్వామిక విప్లవంలో భాగంగా భూస్వామ్య వ్యవస్థ రద్దును సాధించారు, ఫ్యూడల్ వ్యతిరేక ఎజెండా అసంపూర్తిగా మిగిలింది. ఆ పని పూర్తి చేసేందుకు కొత్తగా వచ్చిన కాంగ్రెస్ పాలకులు తిరస్కరించారు. 1950లో భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటులో కూడా కమ్యూనిస్టులు చాలా కీలకమైన పాత్రను పోషించారు. రాష్ట్రాలను ప్రజాస్వామికంగా నిర్మించడంలో భాష ముఖ్యమైన భూమికను పోషించింది. దీనిని కమ్యూనిస్టులే సిద్ధాంతీకరణ చేసి, దానిని విశాలాంధ్ర, ఐక్య కేరళ, సంయుక్త మహారాష్ట్ర, మహా గుజరాత్ లాంటి ప్రజా ఉద్యమాల ద్వారా అమలు జరిగేటట్టు చేశారు. కమ్యూనిస్టులు కార్మిక, కర్షక సమస్యలను జాతీయ రాజకీయ వేదిక పైకి తీసుకొచ్చి, ఆర్థిక, సామాజిక అణచివేతకు వ్యతిరేకంగా వర్గ ప్రాతిపదికన ఉద్యమాలను నిర్మించారు. భారత దేశంలో ఉన్న పెట్టుబడిదారీ వృద్ధి క్రమానికి వామపక్ష, ప్రజాతంత్ర విధానాన్ని ప్రత్యామ్నాయంగా అభివృద్ధి చేశారు. అదేవిధంగా విభిన్న వర్గాల ప్రజల ప్రాథమిక హక్కుల కోసం, రాజకీయాలలో ప్రజల భాగస్వామ్యం కోసం ప్రజా ఉద్య మాలను నిర్మించడం ద్వారా కమ్యూనిస్టులు ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి కూడా కృషి చేశారు. మతోన్మాద రాజకీయ వారసత్వం ఫలితంగా దేశ విభజన జరగడంతో, కమ్యూనిస్టులు ఎల్లవేళలా లౌకికతత్వానికి ఒక స్థిరమైన శక్తిగా ఉంటూ వస్తున్నారు. ప్రభుత్వం, మతం రెండూ వేరు వేరుగా ఉండాలన్న లౌకిక నిబంధనకు వారు అనునిత్యం అనుకూలంగా ఉంటున్నారు, కానీ పాలకవర్గ పార్టీలు ఆ నిబం ధనను అమలు చేయడంలో వక్రీకరణలకు పాల్పడుతున్నాయి. కమ్యూనిస్టులకు సంబంధించినంత వరకు, భారతదేశ ప్రజాతంత్ర విప్లవం కోసం జరిగే పోరాటంలో, భూసంస్కరణలు, సమాఖ్య విధానం కోసం పోరాటం చేయడం రెండు ముఖ్యమైన అంశాలు. నేడు ప్రజాతంత్ర విప్లవం కోసం జరిగే పోరాటంలో కమ్యూనిస్టుల ముందున్న అత్యవసరమైన, ప్రధానమైన కర్తవ్యాలు ఏమిటి ? స్వాతంత్ర్యానంతరం కొన్ని దశాబ్దాల కాలంలో ఏమి సాధించుకోవాలో అవి సాధించుకున్నాం. నేడు భూసంస్కరణలు, ఫెడరలిజం, ప్రజాస్వామిక హక్కులకు సంబంధించినంత వరకు వాటి స్వభావాన్ని వ్యతిరేక దిశలో మార్చాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయి. మూడు దశాబ్దాలుగా మనకు నయా ఉదారవాద పెట్టుబడిదారీ విధానాలు, వాటికి తోడుగా నేడు అధికారంలో ఉన్న మితవాద హిందూత్వ శక్తులు పెరుగుతూ వస్తున్నాయి. ప్రస్తుతం, దేశంలో కార్మికులను దోపిడీకి గురి చేస్తున్న నయా ఉదారవాద విధానాలకు వ్యతిరేకంగా ఒక బలమైన ఉద్యమాన్ని నిర్మించాల్సిన అత్యవసరమైన, అతి ముఖ్యమైన కర్తవ్యం కమ్యూనిస్టులు, వామపక్షాల ముందుంది. కార్మికులు, రైతుల హక్కులపై ఎటువంటి కనికరం లేకుండా హింసాత్మక దాడులు జరుగుతున్నాయి. దోపిడీకి పాల్పడే పెట్టుబడిదారీ వ్యవస్థ నుంచి ఈ తరహా దాడులు ఉద్భవిస్తున్నాయి. దీనితో పాటుగా ఈ నయా ఉదారవాద పాలనను అమలు చేస్తున్న నిరంకుశ హిందూత్వ ప్రభుత్వం మనకుంది. ఈ పాలన మనకున్న ప్రస్తుత రాజ్యాంగంలోని నియమ నిబంధనలను అమలు చేయకుండా రాజ్యాంగ వ్యవస్థను నాశనం చేస్తున్నది. నిరంకుశంగా పాలిస్తున్న ప్రభుత్వం నుంచి దేశంలోని ప్రజాస్వామ్యానికి, లౌకికతత్వ విలువలకు ముప్పు వాటిల్లుతుంది. కాబట్టి నయా ఉదారవాద విధానాలకు, హిందూత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడాల్సిన ముఖ్యమైన కర్తవ్యం కమ్యూనిస్టుల ముందుంది. స్వాతంత్ర్యం సాధించిన తొలి రోజుల్లో, స్వాతంత్ర్యానంతర భారత ప్రభుత్వాన్ని బూర్జువా భూస్వామ్య ప్రభుత్వంగా కమ్యూనిస్టులు గుర్తించారు. పాలకవర్గాల సరళీకరణ, ప్రయివేటీకరణ విధానాల కారణంగా భారతదేశంలో పెట్టుబడిదారీ వ్యవస్థ బలపడింది. పరిమితంగానైనా కొన్ని రాష్ట్రాల్లో భూసంస్కరణలు అమలయ్యాయి. ప్రస్తుత భారతదేశంలో పెట్టుబడిదారీ విధానాన్ని, భారత పాలకవర్గాల స్వభావాన్ని సిపిఐ(ఎం) ఏ విధంగా చూస్తుంది ? భారత కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్టు), తన కార్యక్రమంలో భారత ప్రభుత్వాన్ని, బడా బూర్జువా నాయకత్వంలోని బూర్జువా భూస్వామ్య కూటమిగా విశ్లేషించింది. కొన్ని దశాబ్దాల కాలం పాటు అభివృద్ధి చెందుతూ వచ్చిన పెట్టుబడిదారీ వ్యవస్థ, తరువాత కాలంలో పెట్టుబడి కేంద్రీకరణకు, బడా బూర్జువా వర్గం యొక్క పట్టు బలపడేందుకు దారి తీసింది. ఇది నయా ఉదారవాద విధానాలతో పాటు పెరుగుతూ వచ్చింది.

వ్యవసాయ రంగంలో పెట్టుబడిదారీ వ్యవస్థ అభివృద్ధి వడివడిగా ముందుకు సాగింది. మనం భూస్వాముల గురించి మాట్లాడితే, అది పెట్టుబడిదారీ భూస్వాముల గురించి అని అర్థం చేసుకోవాలి. భూస్వాములు, ధనిక రైతులు, కాంట్రాక్టర్లను కలిగి ఉండే గ్రామీణ ధనిక వర్గం, గ్రామీణ వ్యాపార వర్గాల మధ్య అనుబంధం ఉద్భవిస్తుంది. భారత పాలక వర్గాల స్వభావం ఇప్పటికీ పెట్టుబడిదారీ తరహా భూస్వాములతో కలిసే బూర్జువా భూస్వామ్య వర్గమే. ఈ బూర్జువా భూస్వామ్య పాలక వర్గాలు, విదేశీ ఫైనాన్స్ పెట్టుబడికి సహకరిస్తాయి. భారతదేశ కమ్యూనిస్టులకు పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో పని చేసిన అనుభవం వుంది. వారు కూడా పశ్చిమ బెంగాల్, కేరళ, త్రిపుర లాంటి రాష్ట్రాల్లో ప్రభుత్వాలను ఏర్పాటు చేసి పాలించారు. ఈ అనుభవాలను (ముఖ్యంగా ప్రస్తుతం కమ్యూనిస్టులకు పార్లమెంట్‌లో తక్కువ ప్రాతినిధ్యం ఉన్న పరిస్థితుల్లో) మీరు ఎలా అంచనా వేస్తారు ?

గత ఏడు దశాబ్దాలుగా పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో భాగస్వాములైన భారతదేశ కమ్యూనిస్టులకు అపూర్వమైన అనుభవాలున్నాయి. ఇది నిరంకుశత్వానికి, వలసవాద స్థాపనలకు వ్యతిరేకంగా రష్యా, చైనా, వియత్నాంలలో జరిగిన



విప్లవాల అనుభవం లాంటిది కాదు. మొదట్లో 1948–1951 మధ్య కాలంలో ఉన్న వామపక్ష ఒంటెత్తు పోకడల (సెక్టేరియనిజం) తరువాత ప్రజా ఉద్యమాలను, విప్లవ పోరాటాలను బలోపేతం చేసేందుకు చట్టసభలలో కూడా పని చేయాలని కమ్యూనిస్టులు నిర్ణయించారు. 1957లో కేరళ అసెంబ్లీలో మొదటిసారి కమ్యూనిస్టు పార్టీ విజయం సాధించి, మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేయడం చెప్పుకోదగిన సంఘటన. ఇదే, రాష్ట్ర ప్రభుత్వాలలో భాగస్వామి అయ్యేందుకు పునాది వేసింది. ఆ తరువాత కాలంలో పశ్చిమ బెంగాల్, త్రిపుర రాష్ట్రాల్లో కూడా ప్రభుత్వాలను ఏర్పాటు చేసింది. 1952 సాధారణ ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీ పార్లమెంటులో అతి పెద్ద ప్రతిపక్ష పార్టీగా అవతరించింది. నాటి నుంచి కమ్యూనిస్టులు ఎన్నికల రాజకీయాలలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. పార్లమెంటరీ రాజకీయాలలో మూకుమ్మడిగా పాలుపంచుకోవడం అనేక భ్రమలకు, సంస్కరణవాద ధోరణులకు దారి తీసినప్పటికీ, చట్టసభలకు వెలుపల ఉద్యమాలను బలోపేతం చేయడానికి ఏ విధంగా ఉపయోగించుకోవాలనే ఒక సరైన అవగాహన కమ్యూనిస్టులకు వుంది. ఉద్యమాలను ముందుకు తీసుకొని పోయేందుకు పార్లమెంట్ లోపల, వెలుపల ఎత్తుగడలను మిళితం చేయడం ఒక నిరంతర పోరాటం. వామపక్ష ప్రభుత్వాలకు సంబంధించినంత వరకు, మొత్తంగా అది ఒక సానుకూలమైన అనుభవం. 1957లో కేరళలో మొదటిసారి కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి, భూసంస్కరణల అమలు, పంచాయతీరాజ్ వ్యవస్థ ద్వారా ప్రజాస్వామ్యయుతంగా అధికార వికేంద్రీకరణ, కార్మికవర్గ ప్రజలకు సామాజిక భద్రత, మత సామరస్యం లాంటి అనేక విషయాలలో కమ్యూనిస్టులు ఒక మార్గాన్ని చూపించారు. ఇవన్నీ వామపక్షాల నాయకత్వంలో ఏర్పడిన ప్రభుత్వాల విజయాలు.

కానీ, నయా ఉదారవాద విధానాల దశ ఉనికి లోకి వచ్చిన తరువాత వామపక్ష ప్రభుత్వాలు చూపించే ప్రత్యామ్నాయ విధానాలకు చోటు లేకుండా పోయింది. కేంద్ర ప్రభుత్వ నిధులు, పెట్టుబడుల్లో కోత కారణంగా ప్రజానుకూల అభివృద్ధిలో తీవ్రమైన అవరోధాలు ఎదురైనాయి. గత రెండు సాధారణ ఎన్నికల్లో పార్లమెంట్‌లో ప్రాతినిధ్యం బాగా పడిపోవడం కూడా వాస్తవం. భారతదేశ రాజకీయాలలో మితవాద పార్టీ ప్రవేశం, నయా ఉదారవాద మార్కెట్ విధానాలు, ఎన్నికల్లో భారీగా డబ్బు ఖర్చు చేయడం, వ్యాపారం, రాజకీయాల మధ్య సానుకూలమైన అనుబంధం లాంటి అంశాలన్నీ, కమ్యూనిస్టుల, వామపక్షాల ఎన్నికల భవిష్యత్తుపైన చాలా ప్రమాదకరమైన ప్రభావం చూపుతున్నాయి. 'నేడు ప్రజాస్వామ్యానికి, పార్లమెంటరీ వ్యవస్థకు వాటిల్లుతున్న ప్రమాదం ఏనాడూ లేదని' ఇటీవల మీరన్నారు. అంటే '1975లో విధించిన ఎమర్జెన్సీ కన్నా నేడు భయానకంగా ఉందని' మీరు భావిస్తున్నారా? మనం ఎక్కడికి పోతున్నాం ?

ప్రమాదం మరింత ఎక్కువగా, లోతుగా పొంచి ఉంది. అన్ని రకాల ప్రభుత్వ వ్యవస్థలను, రాజ్యాంగాన్ని ఒక క్రమపద్ధతిలో బలహీనపరిచే నిరంకుశ హిందూత్వ ప్రభుత్వం ప్రస్తుతం దేశాన్ని పాలిస్తున్నది. మరీ ముఖ్యంగా మోడీ నాయకత్వంలో రెండవసారి అధికారంలోకి వచ్చిన తరువాత, హిందూత్వ రిపబ్లిక్ పాలనే లక్ష్యంగా ఉన్న ఆర్ఎస్ఎస్ ప్రణాళిక బహిర్గతమైంది. ఈ నిరంకుశమైన పాలనలో భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేస్తున్న వారిపైన, ప్రతిఘటిస్తున్న వారిపైన ఫాసిస్ట్ తరహాలో చర్యలు తీసుకుంటున్నారు. ప్రస్తుతం దేశ పరిస్థితి 1975లో విధించిన ఎమర్జెన్సీ కన్నా మరింత ప్రమాదకరంగా ఉంది. ప్రస్తుత పరిస్థితిని దేనితోనూ పోల్చలేం. హిందూ రాజ్య స్థాపన కోసం... క్రమక్రమంగా భారతదేశాన్ని మొత్తంగా... భారీ పునర్నిర్మాణం చేసేందుకు పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటున్నారు. భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమాభివృద్ధిలో ఒక బలమైన, ప్రముఖమైన సాంస్కృతిక ఉద్యమం ఒక భాగంగా ఉంది. మేథావి వర్గాల పరిధిలో కూడా వామపక్షాలు కొన్ని దశాబ్దాల పాటు ప్రముఖమైన పాత్ర వహించాయి. కానీ నేడు, వామపక్ష ఉదారవాద బహిరంగ ప్రసంగాలను ఒక కొత్త జాతీయవాద కథనాలు భర్తీ చేస్తున్నాయని మితవాదులు వాదిస్తున్నారు. అదే విధంగా, ముఖ్యంగా కొత్త తరానికి చెందిన సాంకేతిక పరిజ్ఞానం ద్వారా హద్దూ అదుపూలేని వినిమయతత్వం, వ్యక్తి వాదం పట్ల విజయోన్మాదం కూడా ఉంది. వామపక్ష సాంస్కృతిక జోక్యానికి ఇది ఏ విధంగా సవాలుగా మారింది? మీకు పునరావిష్కరణ అవసరమా ? 1930–1940 దశకాలలో కమ్యూనిస్టుల, ప్రగతిశీల వాదుల సంరక్షణలో అభివృద్ధి చెందిన సాంస్కృతిక ఉద్యమం స్వాతంత్ర్య పోరాటంలో, సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమంలో భాగంగా ఉండేది. అప్పుడు వామపక్ష జాతీయవాద విభాగం కూడా ఒకటి ఉండేది. కానీ ప్రగతిశీల, సాంస్కృతిక ఉద్యమంలో సాధించిన ఏకాభిప్రాయం (స్వాతంత్ర్యం వచ్చిన ఒక దశాబ్ద కాలం తర్వాత మేధావులు, సాంస్కృతిక కార్యకర్తలు జాతీయ బూర్జువా వర్గం వెంట చేరి, ప్రభుత్వ ఏర్పాటులో నెహ్రూ ఆలోచనా విధానాలను ముందుకు తీసుకొని పోయే కార్యకర్తలుగా మారడం వలన) విఫలమైంది. కుల, సామాజిక అణచివేతలకు వ్యతిరేకంగా పోరాటం చేయడం లాంటి లౌకిక, ప్రగతిశీల విలువలపైన రాజీ పడిన బూర్జువా ఉదారవాద సమూహాలను మనం చూశాం. 1980ల నాటికి వామపక్ష ప్రగతిశీల సాంస్కృతిక భావాలు మైనారిటీ ధోరణిగా మారాయి. ముఖ్యంగా వామపక్షాలు, కమ్యూనిస్టులు, వారి గత సాంస్కృతిక సాంప్రదాయాలు, ఆచరణలపైన బాగా ఆధారపడ్డారు. ప్రస్తుత సవాళ్ళను ఎదుర్కొనేందుకు వారు ఒక కొత్త సాంస్కృతిక మేల్కొలుపును, ఆవిష్కరణలను సృష్టించి, ఆ కొత్త సమాచార సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా ఉపయోగించగలగాలి.

హిందూత్వ జాతీయవాదాన్ని ఎదుర్కొనడం మరొక సవాల్. ఆర్ఎస్ఎస్, హిందూత్వ శక్తులు జాతీయవాదాన్ని ఉపయోగించుకోవడాన్ని మేం అనుమతించము. మెరుగైన జీవితం కోసం ప్రజల ఆకాంక్షలకు అనుగుణమైన, లౌకిక భావన, సామ్రాజ్యవాద వ్యతిరేకత కలిగిన జాతీయ వాదాన్ని, వామపక్షం ముందుకు తీసుకొని పోవాల్సి ఉంటుంది.

# రేడియల్ రోడ్డు విస్తీర్ణంలో అయోమయంగా ప్రజలు



బాలాపూర్ : ప్రజాపాలన : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో నీ బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిధుల కేటాయింపులో వివక్ష తగదు..... అంటూ కార్పొరేషన్ బిజెపి కార్పొరేటర్లు వ్యక్తపరిచారు. బడంగ్ పేట్ కార్పొరేషన్ లో నిన్న జరిగిన కౌన్సిలింగ్ సమావేశంలో అధికార పార్టీలోనీ కొందరు సభ్యులకు ఎక్కువ.. ఇతర సభ్యులకు తక్కువ నిధులు కేటాయించిన వాటిలో వివక్ష చూపుతున్నారంటూ బిజెపి కార్పొరేటర్లు ధ్వజమెత్తారు. మిగిలిన కాంగ్రెస్ కార్పొరేటర్లు అసంతృప్తిని వ్యక్తపరిచారు. అదేవిధంగా బడంగ్ పేట్ కమాన్ నుండి నాదర్గుల్ గ్రామంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల వరకు మెయిన్ రోడ్డుకు 7.50 లక్షల వ్యయంతో కార్పొరేషన్ ఎల్ ఆర్ ఎస్ ఫండ్ కౌన్సిలింగ్ మీటింగ్ లో నిర్ధారించారు. కానీ ప్రజలకు పెద్ద నష్టం కలిగించే అవకాశం కనిపిస్తోందనీ, మహేశ్వరం నియోజక వర్గ ఎమ్మెల్యే రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి రోడ్డు విస్తీర్ణం లో 150 ఫీట్లను 100 ఫీట్ లకు కుదించమని వారన్నారు. కౌన్సిలింగ్ మీటింగ్ లో హెచ్ ఎం డి ఎ నిర్ధారించిన తర్వాత వంద ఫీట్స్ ఎలా నిర్ధారిస్తారునీ బిజెపి కార్పొరేటర్లు ప్రశ్నించారు....? రేడియల్ రోడ్డు విస్తరణలో అయోమయంజరుగుతుందని అన్నారు. ఎజెండా మీటింగ్ లో బడంగ్ పేట మేయర్ పై బీజేపీ కార్పొరేటర్ల ప్రోటోకాల్ పాటిస్తే లేరని విమర్శనాస్త్రాలు చేశారు. నాదర్ గుల్ లోని కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ భాజపా కార్పొరేటర్లు మాట్లాడుతూ...... తెలంగాణ సర్కార్ నుంచి బడంగ్ పేట కార్పొరేషన్ కు రాష్ట్ర విద్యాశాఖమంత్రి, స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఎన్ని నిధులు తీసుకొచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికైన ప్రజాప్రతినిధులంతా సమాన హక్కులు కలిగి ఉంటారని గుర్తుచేశారు. బడంగ్ పేట కార్పొరేషన్ నిధులను బీజేపీ కార్పొరేటర్లకు తక్కువగా... టీఆర్ఎస్ కార్పొరేటర్లకు ఎక్కువగా కేటాయింపులు చేస్తున్నారని శ్రీధర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. డివిజన్ సమస్యలను దృష్టిలో పెట్టుకుని బడ్జెట్లో సమాన కేటాయింపులు చేయాలని డిమాండ్ చేశారు. చెరుకు పల్లి వెంకటరెడ్డి మాట్లాడుతూ..... బడంగ్ పేట్ కమాన్ నుండి జనప్రియా విలాస్ వరకు మంత్రి గారు చెప్పారు. ప్రజలు నిర్దిష్ట నిర్ణయము చెయ్యలేక ఇలా అనడం సమంజసం కాదన్నారు. ఇదే ఇలాగే కొనసాగితే భవిష్యత్ లో అధికారులు, మేయర్ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. బడంగ్ పేట నుండి నాదర్ గుల్ రేడియల్ రోడ్డు విస్తరణలో ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా అధికారులు, స్థానిక మంత్రి సబితమ్మ ప్రజలను అయోమయానికి గురి చేస్తుందన్నారు అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి. మంత్రి హోదాలో ఉండి అవగాహన లేకుండా రోడ్డు విస్తరణ పనులు చేపట్టడం ఎంత వరకు సమంజసం అన్నారు. ఎల్ఆర్ఎస్ నిధులతో పాటు మరిన్ని ప్రభుత్వ నిధులు తెచ్చి రోడ్ల విస్తరణ చేపట్టాలని కోరారు. కార్పొరేషన్ బిజెపి ఫ్లోర్ లీడర్ తోట శ్రీధర్ రెడ్డి, ఉప ఫ్లోర్ లీడర్ దడిగే శంకర్ అధికారంగా నిర్వహిస్తారాని సభా ముఖంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట కార్పొరేటర్లు దడిగె శంకర్, పద్మా ఐలయ్య యాదవ్, మాధురి వీరకర్ణారెడ్డి, గడ్డం లక్ష్మారెడ్డి, గుడెపు ఇంద్రసేనా, నిమ్మల సునీతా శ్రీకాంత్ గౌడ్, అమితా శ్రీశైలం చారి, బంగారు అనితా ప్రభాకార్, గౌర రమాదేవి శ్రీనివాస్, సహా బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పట్టణ అభివృద్ధే లక్ష్యంగా కృషి:మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్ళపల్లి మంజుల రమేష్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 10 ( ప్రజాపాలన ) : మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డును అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్ళపల్లి మంజుల రమేష్ అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని 22వ వార్డు కౌన్సిలర్ సుధాంష్ కిరణ్ పటేల్ ఆధ్వర్యంలో సిసి రోడ్ల నిర్మాణం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి వార్డులోని అంతర్గత రోడ్లను సిసి రోడ్లుగా నిర్మాణం చేస్తున్నామని వివరించారు. అందులో భాగంగా బుధవారం 22వ వార్డులో 5 లక్షల బడ్జెట్ తో సిసి రోడ్డు నిర్మాణానికి పూజా కార్యక్రమాలు నిర్వహించామని పేర్కొన్నారు. వార్డులో ఏ సమస్యలు ఉన్నా వెంటనే నా దృష్టికి తెవాలని సూచించారు. వార్డు సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అనంత్ రెడ్డి, కృష్ణా రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు సురేష్ గౌడ్, జైపాల్ రెడ్డి, నర్సింహా రెడ్డి , బోరెడ్డి చంద్రా రెడ్డి, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## హాలియా బహిరంగ సభకు బయలు దేరిన టిఆర్ఎస్ నాయకులు



వలిగొండ ప్రజాపాలన : హాలియా బహిరంగ సభకు మండలంలోని వివిధ గ్రామాల నుండి టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు దేగల పాండు యాదవ్ ఆధ్వర్యంలో సుమారుగా 50 వాహనాలలో 2 వేల మందికి పైగా హాలియాలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభకు బయలు దేరారు. ఈ కార్యక్రమంలో పైళ్ల రాజవర్ధన్ రెడ్డి,గూడూరు శివశాంత్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి,ముద్దసాని కిరణ్ రెడ్డి,చిట్టెడి జనార్దన్ రెడ్డి,పనుమటి మమత నరేందర్ రెడ్డి,గుర్రం లక్ష్మారెడ్డి,వెుగుళ్ల శ్రీనివాస్,అంజిరెడ్డి,వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.





బాలాపూర్ : ప్రజాపాలన : రంగారెడ్డి జిల్లా తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(టియుడబ్ల్యుజె) 2021 మీడియా డైరీని తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రా రెడ్డి గారు జిల్లా యూనియన్ నాయకులతో కలిసి బుదవారం ఆవిష్కరించారు.

## కార్పొరేషన్లోనే బడంగ్ పేట్ కార్పొరేషన్ అభివృద్ధి పనులకు ముందంజ





బాలాపూర్ : ప్రజాపాలన: బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 18వ, 7వ ,19వ 32 డివిజన్లలో పలు అభివృద్ధి పనులకు బుధవారం నాడు మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి శంకుస్థాపనలు చేశారు. 18వ డివిజన్ లో శ్రీ సాయి నగర్ కాలనీలో సీసీ రోడ్డు, గుర్రంగూడ గ్రామంలో 7వ డివిజన్ స్థానిక కార్పొరేటర్ గడ్డం లక్ష్మ రెడ్డి సమక్షంలో రోడ్డు ప్యాచ్ వర్క్స్, అదేవిధంగా 19వ డివిజన్ కార్పొరేటర్ రావెూజీ అమిత శ్రీశైలం చారి డివిజన్ కాలనీలో సీసీ రోడ్డు, 32 డివిజన్ లో గౌర రమాదేవి శ్రీనివాస్ సమక్షంలో డ్రైనేజీ పనులకు కార్పొరేషన్ మేయర్ శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి మాట్లాడుతూ....మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రత్యేక చోరవ తీసుకోని అభివృద్ధి చేయడంలో మన కార్పొరేషన్ ముందంజలో ఉంటుందని అందుకు అందరూ సహకరించాలని ఆమె అన్నారు. ప్రతి డివిజన్లో ప్రతి కాలనీలో దశల వారిగా అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. కరోనా మహమ్మారి వ్యాధి కి వ్యాక్సిన్ వచ్చిందినీ అజాగ్రత్తగా ఉండొద్దు ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పరిశుభ్రతను కంపల్సరీ పాటించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో డీ.ఈఈ అశోక్ రెడ్డి, కార్పొరేటర్లు బండారి మనోహర్, గడ్డం లక్ష్మారెడ్డి, రామోజీ అమితా శ్రీశైలం చారి, గౌర రమాదేవి, దడిగ శంకర్, పెద్దబావి సుదర్శన్ రెడ్డి నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, లిక్కి కృష్ణ రెడ్డి, రాళ్లగూడెం శ్రీనివాన్ రెడ్డి శానిటైజర్ అధికారి యాదగిరి, మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## 44 మంది పట్టణ లబ్దిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

**ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్ పెర్సన్ శ్రావణి, వైస్ ఛైర్పర్సన్ శ్రీనివాస్ సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా లబ్దిదారులను సైతం మొక్కలు నాటాలని విన్నపం**



జగిత్యాల, ఫిబ్రవరి 10 (ప్రజాపాలన): జగిత్యాల పట్టణం పలు వార్డులకు చెందిన 44 మంది లబ్దిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ. 12,73,500 లక్షల విలువగల చెక్కులను ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం వైద్యానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వ వైద్యశాలల్లో సకల సౌకర్యాలు కల్పించుకుంటున్నామని, జగిత్యాల ఏరియా వైద్యశాలలో డయాలసిస్ కేంద్రం సైతం ఉందని, మాతా శిశు సంరక్షణ కేంద్రం సైతం త్వరలో ప్రారంభించుకోబోతున్నామని అన్నారు. ఈనెల 17న ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్బంగా జగిత్యాల నియోజకవర్గంలో లక్ష మొక్కలు నాటనున్నామని, సీఎం సహాయనిధి చెక్కులు పొందిన లబ్దిదారులు సైతం ఇండ్ల వద్ద మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భోగ శ్రావణి, పట్టణ పార్టీ అధ్యక్షుడు గట్టు సతీష్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్లు పంబాల రాము, వొల్లెపు రేణుకమొగిలి, కూతురు రాజేష్, బండారు రజనినరేందర్, మల్లికార్జున్, కుసరి అనిల్, ఒద్ది శ్రీలత రాము, నర్సమ్మ, గంగసాగర్, వానరసి మల్లవ్వతిరుమలయ్య, కోరే గంగమల్లు, తిరుపతమ్మ చదువుల కోటేశ్వరరావు,కో–ఆప్షన్ సభ్యులు రియాజ్ మామా, పట్టణ పార్టీ ఉపాధ్యక్షుడు ఆనంద్ రావు, వొళ్ళెం మల్లేశం,ఏ.ఎం.సి డైరెక్టర్ బండారి విజయ్, నాయకులు అరుముళ్ల పవన్, అహమ్మద్, గౌస్, కూతురు శేఖర్, చిరంజీవి, రాజయ్య తదితరులు ఉన్నారు.





## పేరాయిగూడెం పంచాయతీ లో ముమ్మరంగా శానిటేషన్ పనులు

అశ్వారావుపేట ప్రజాపాలన : పేరాయిగూడెం గ్రామ పంచాయతీ లోని సర్పంచ్ నార్లపాటి సుమతిఆధ్వర్యంలో పనులుచేపించటం జరిగింది.%దీూ=% నగర్ లోని డ్రైన్స్ క్లినింగ్ చేయటం అలాగే శానిటేషన్ చేయించడం,నర్సరీ లో కలుపు తీయించటం ,హరితహారం మొక్కలకు నీళ్ళు పోయటం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ జగన్నాధం ,సెక్రెటరీ శ్రీ రామ్మూర్తి ,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## కులాల అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలి

**రాష్ట్ర బలహీన వర్గాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంకట్ రాములు గౌడ్**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 10 ( ప్రజాపాలన ) : ఆర్థికంగా వెనుకబడిన కులాల అభివృద్ధికి ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ ఇవ్వాలని రాష్ట్ర బలహీన వర్గాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంకట్ రాములు గౌడ్ అన్నారు. బుధవారం బలహీన వర్గాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో షెడ్యూల్డ్ తెగల అభివృద్ధి శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ కు బ్యాంక్ కన్సల్టింగ్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగుల షూరిటీలు అవసరం లేకుండా ఎస్టీ కార్పోరేషన్ నుండి వాస్తవమైన అర్హులకు సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి వి.అమరేశ్వర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్యాట శంకర్, .డి వెంకటేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇ.నర్సింహాగౌడ్, రాష్ట్ర సంఘటన కార్యదర్శి వి.రాములు, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు మహమ్మద్ మన్సూర్ పాషా, మైపాల్ వికారాబాద్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## రామ మందిరానికి నిధి సమర్పణ




బాలాపూర్ : ప్రజాపాలన : జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకులు , మాజీ సింగిల్విండో చైర్మన్ కోలన్ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో గత వారం రోజులుగా మహేశ్వరం నియోజకవర్గంలోని బాలాపూర్ మండలం లో వివిధ వర్గాలకు చెందిన దాతల ద్వారా రాము డు జన్మించిన, రామ జన్మ భూమి అయోధ్యలో భవ్య మందిరం నిర్మాణం చేపట్టాలని కోరుతూ నిధి సమర్పణ కార్యాన్ని విశ్వహిందూ పరిషత్, రామజన్మ భూమీ తీర్థ క్షేత్ర ట్రస్ట్ పిలుపు మేరకు కొనసాగించడం జరిగింది. ఈ సందర్భంగా నిధి మొత్తము రెండు లక్షల పన్నెండు వేల ఎనిమిది వందల 85 రూపాయల ( రూ 2,12,8 85) ల చెక్కును బుధవారం నాడు విశ్వహిందూ పరిషత్ కార్యాయంలో వి హెచ్ పి అఖిలభారత కార్యదర్శి శ్రీ సత్యం గారి సమక్షంలో కార్యాలయ కార్యదర్శి గారికి అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా విశ్వ హిందూ పరిషత్ జాతీయ కార్యదర్శి సత్యం మాట్లాడుతూ..... రామజన్మ భూమి అయినా అయోధ్యలో రాముడు యొక్క భవ్య మందిరాన్ని చిరకాల కోరిక నెరవేరుస్తున్న సందర్భంగా ప్రజలంతా సంతోషాలతో ముందుకు వచ్చి నిధి సమర్పణ చేయడం చాలా సంతోషకరం అన్నారు. ఏ పార్టీ వారు అయినా ఏ హిందూ సంస్థలైన ప్రతి హిందు వూ... రాముని వారసుడిగా ముందుకు వచ్చి నిధి సమర్పణలో పెద్ద ఎత్తున సమర్పించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్ననుచున్న వారందరినీ విశ్వ హిందూ పరిషత్ పేరుపేరునా ప్రోత్సహిస్తూ స్వాగతీస్తుందని అన్నారు. రామజన్మభూమి క్షేత్ర ట్రస్టు సంస్థకు స్వచ్ఛందంగా ప్రతి ధనిక రాజకీయాలు కులాలు మతాలు సంబంధం లేకుండా రాముడు నా ఆరాధ్య దైవంగా భావించే ప్రతి వ్యక్తి నిధి సమర్పణ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన వలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ సందర్భంగా అందరికి భగవంతుడు అన్ని విధాలుగా ఆశీస్సులు ఉంటాయన్నారు.

## చిన్నపిల్లల ఆరోగ్య పరిరక్షణపై తల్లులకు అవగాహన సదస్సు



వలిగొండ ప్రజాపాలన : మండలంలోని వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వెల్వర్తి గ్రామంలో చిన్నపిల్లల ఆరోగ్య పరిరక్షణపై తల్లులకు బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యాధికారి సుమన్ కళ్యాణ్ మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్య పర్యవేక్షణలో మాతృ సంరక్షణ కూడా ఒక భాగమేనని,తల్లి ఆరోగ్యానికి,బిడ్డ ఆరోగ్యానికి అవినాభావ సంబంధం ఉందని ఆయన అన్నారు.వ్యక్తిగత పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రత లేకపోవడం, పౌష్టికాహార లోపం,సరైన సమయంలో పిల్లలకు టీకాలు తీసుకోకపోవడం వల్ల జబ్బులు వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు.పిల్లల సంరక్షణపై ప్రతినెలా పరీక్షించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మురళీధర్,నాశబోయిన నర్సింహ,సాలమ్మ,ఆశా కార్యకర్తలు,తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి భారతీయుని హృదయ మందిరంలో శ్రీరాముడు



## కెరెల్లి గ్రామంలో కొత్తపల్లి రామకృష్ణారెడ్డి రూ. 1,01,116 విరాళం
## కెరెల్లి గ్రామంలో మొత్తం విరాళం రూ.1,17,116లు
## మాజీ మంత్రి బిజెపి నేత డాక్టర్ ఎ.చంద్రశేఖర్ రూ.1, 11, 116లు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 10 ( ప్రజాపాలన ) : ప్రతి భారతీయుని హృదయంలో భవ్యమైన శ్రీరామ మందిరం నిర్మాణం చేయాలనే సంకల్పబలం ఉందని మాజీ మంత్రి బిజెపి నేత డాక్టర్ ఎ.చంద్రశేఖర్ అన్నారు. బుధవారం ధారూర్ మండలానికి చెందిన కెరెల్లి గ్రామంలో శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్రం గ్రామ ఇంచార్జ్ మంగమ్మోల్ల శ్రీనివాస్ రెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా బిజెపి అధ్యక్షుడు తొడిగల సదానంద్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పాండుగౌడ్, జాతీయ లీగల్ సెల్ అధ్యక్షుడు మాధవరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోటిగారి శివరాజ్ ల తో కలిసి కెరెల్లి గ్రామంలో శ్రీరామ మందిర నిర్మాణానికి భూరి విరాళాలు సేకరించారు. జనరస్ ఫార్మాస్యూటికల్ ఆఫ్రికా లిమిటెడ్ డైరెక్టర్ కొత్తపల్లి రామకృష్ణారెడ్డి రూ.1,01,116 లు విరాళంగా అందజేశారు. అదే విధంగా మాజీ మంత్రి బిజెపి నేత డాక్టర్ ఎ.చంద్రశేఖర్ రూ. 1,11,116 లు విరాళంగా చెక్కును ఇచ్చారు. కులమతాలకు అతీతంగా గ్రామస్థులు ముందుకు వచ్చి తమ వంతు ఆర్థిక సహకారం అందించారు. గ్రామానికి చెందిన ఆశం రూ.11, 000లు విరాళంగా సమర్పించారు. రోజువారీ కూలీ పనులు చేసుకునే దళిత సామాజిక కుటుంబాలు తమ శక్తికి మించి విరాళాలు అందివ్వడం ప్రశంసనీయం. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పోలీస్ శ్రీనివాసరెడ్డి, కావలి వెంకటయ్య, దాసరి వెంకటయ్య, శ్రీకాంత్, బిజెపి నాయకులు ప్యాట శంకర్, నవీన్ కుమార్, వివేకానంద రెడ్డి, ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రెస్క్యూ టీం ఆధ్వర్యంలో దయాకర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పేదలకు అన్నదానం, వస్త్ర దానం



మధిర, ఫిబ్రవరి 10 ప్రజాపాలన :మధిరలో.. పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారి వ్యక్తిగత సహాయకులు. తుంబురు దయాకర్ రెడ్డి గారి.లి పుట్టినరోజు సందర్భంగా అనాధలకు పేదలకు భిక్షాటన చేసుకునేవారికి భోజనం పాత బట్టలు అందించడం జరిగింది.కార్యక్రమంలో మధిర రెస్క్యూ టీం చైర్మన్ దోర్నాల రామకృష్ణ. నిస్సి హరిని .జ్యోతి రామకృష్ణ %=ఎ% ఫౌండేషన్ ఫౌండర్. పాల్గొన్నారు..

## వికారాబాద్ లో కాంగ్రెస్ కు పునఃప్రతిష్ఠ తెస్తాం

### మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ నేతృత్వంలో పార్టీకి జీవం పోస్తాం
### జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జొన్నల రవిశంకర్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 10 ( ప్రజాపాలన ) : కాంగ్రెస్ పార్టీని జిల్లాలో పునఃప్రతిష్ఠ వచ్చే వరకు అహర్నిశలు కృషి చేస్తామని జిల్లా కాంగ్రెస్ యువజన ప్రధాన కార్యదర్శి జొన్నల రవిశంకర్ అన్నారు. బుధవారం ఢిల్లీలో జాతీయ అధ్యక్షుడు శ్రీనివాస్ ను జిల్లా యువజన కాంగ్రెస్ కార్యకర్తలు కలిశారు. ఈ సందర్భంగా జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ నేతృత్వంలో పార్టీకి జవసత్వాలు పునరుద్ధరిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీని గడపగడపకు చేర్చే బాధ్యత మా భుజస్కంధాలపై ఉంటుందని వివరించారు. ప్రతి గ్రామంలో యువతను కాంగ్రెస్ పార్టీ పట్ల చైతన్యం కలిగిస్తామని భరోసా కల్పించారు. పార్టీ శ్రేయస్సే పరమావధిగా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొడంగల్, తాండూర్, పరిగి యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్, బోయ అశోక్ కుమార్, జగన్, పరిగి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీనివాస్ పవార్, రామకృష్ణారెడ్డి, షోయబ్, జాతీయ ప్రధాన కార్యదర్శి కోలుకుంద సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బస్సు సర్వీసులు కొనసాగించాలని మధిర ఆర్టీసీ డిపో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్‌కి వినతి పత్రం




మధిర, ఫిబ్రవరి 10 ప్రజాపాలన : రెండు గ్రామాల కోసం 20 గ్రామాలకు బస్ రాకపోకలు బంద్..లాక్ డౌన్ ముందు మధిర నుండి కల్లూరు కు ప్రతిరోజు 10 బస్సులు ఈ రూట్ లో తిరిగేవి, అలాగే మధిర టు బోనకల్ :- 02, మధిర టు (ఎర్రుపాలెం రూట్) విజయవాడ :- 08ఈ రూట్ లో పెనుగోలను,ఊటుకూరు రెండు గ్రామాలు ఆంధ్రప్రదేశ్ కి చెందినవి.. ఖమ్మం జిల్లా అధ్యక్షుడు వడ్రాణపు మధు..లిలిలిఈరోజు మధిరలో ఆర్ టి సి డిపోఎదుట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కి బస్సు సర్వీసులు కొనసాగించాలని పెద్ద ఎత్తున విద్యార్థులు %ాఖీ×% ఆధ్వర్యంలో వినతి పత్రం. అందజేశారు.లాక్ డౌన్ తరువాత ఇరురాష్ట్రాల ఆర్టీసీ అధికారుల కిలోమీటర్ల ఒప్పందంలో ఈ రెండు గ్రామాలను పరిగణనలోకి తీసుకోకపోవడంతో ఈ రూట్ లో ఆర్టీసీ బస్ సర్వీస్ లు నిలిచిపోయాయని ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు వడ్రాణపు మధు తెలిపారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ :- ప్రతి నిత్యం కల్లూరు నుండి మధిర, మధిర టు విజయవాడ, మధిర టు గోనవీడు(మీనువోలు) కు వ్యాపార,విద్య, ఇతర అవసరాలు నిమిత్తం వందల సంఖ్యలో ప్రజలు రాకపోకలు కొనసాగిస్తూ ఉంటారు.. అర్థంతరంగా బస్ సర్వీసులు నిలిపి వేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.. ఇదే సమయంలో ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించక తప్పట్లేదు దింతో ఇదే అదునుగా ఇష్టానుసారంగా చార్జీలు వసూలు చేస్తున్నారు అని ప్రయాణికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..పాఠశాలలు, కళాశాలలు ప్రారంభించిన ఇప్పుడు కూడా చాలా బస్సులు తిరగడంలేదని, బోనకల్లు కి :- 1 బస్, కల్లూరికి :- 02 బస్సులు, విజయవాడ ( ఎర్రుపాలెం రూట్ కి) :- 03 కావాల్సి ఉంది.. బస్ సర్వీస్ లు లేకపోతే ఎలా తమ పిల్లలను కాలేజీ లకు పంపాలని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.. తక్షణమే అధికారులు స్పందించి ప్రయాణికులు, విద్యార్థుల తగు న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు..ఈ కార్యక్రమంలో మధిర ముఖ్య నాయకులు పేరు స్వామి, గణేష్, మురళి, అజయ్, విజయ్, ఆశిస్, భరత్, పార్వతి, లక్ష్మీ, విజయ, దుర్గా, భవానీ, తదితరులు పాల్గొన్నారు...

## మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న మునిసిపల్ చైర్ పర్సన్ మొండితోక లత



మధిర, ఫిబ్రవరి 10 ప్రజాపాలన : మొదట మెయిన్ రోడ్డు నందు వినాయకుడి గుడి నందు అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం నాలుగో వార్డ్ లో అంగన్వాడి కేంద్రం నందు బాలింతలకు కోడిగుడ్లు బాలామృతం అందజేశారు. అనంతరం 4 వార్డ్ లో జరుగుతున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్ బిక్కి అనిత, ఆత్మ కమిటీ చైర్మన్ కోటేశ్వరరావు, వినాయకుడి గుడి చైర్మన్ మిర్యాల సీతారాములు, వార్డ్ ఇన్చార్జి గోపి తదితరులు పాల్గొన్నారు

## పంచాయితీ కార్యదర్శులకు వ్యాక్సినేషన్



మధిర, ఫిబ్రవరి 10 ప్రజాపాలన : కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ వారికి వాక్సినేషన్ లో భాగంగా కోవిడ్ వాక్సిన్ మొదటి డోస్ అందరూ పంచాయతీ కార్యదర్శులకు మరియు గ్రామపంచాయతీ మల్టి పర్పస్ వర్కర్స్ కి వాక్సినేషన్ వేయడం జరిగింది.. ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీ కె విజయభాస్కర్ రెడ్డి గారు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు..

## నెడె గ్రీన్ ఇండియా చాలెంజ్ అవగాహన సదస్సు

### మండల అభివృద్ధి అధికారి సంజీవరావు



వెల్గటూర్, మార్చ్ 11 (ప్రజాపాలన): వెల్గటూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమం అమలుపై ఎం.పీ.పీ కూన మల్ల లక్ష్మీ లింగయ్య అధ్యక్షతన గురువారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్లుగా మండల అభివృద్ధి అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి సమావేశానికి జెడ్.పి.టి.సి.బి సుధారాణి రామస్వామి, మండల ఎం.పి.టి.సి లు, సర్పంచులు, సమస్త పంచాయతీ కార్యదర్శులకు గురువారం రోజు మధ్యాహ్నం 1 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమం అమలుపై ప్రత్యేక సమావేశ కార్యక్రమానికి హాజరు కావాలని యంపీడీవో ఒక ప్రకటనలో కోరారు.

## 31వ వార్డులో ఉచిత వైద్య శిబిరం

### వార్డు కౌన్సిలర్ మాలె గాయత్రీ లక్ష్మణ్
### 31వ వార్డులో మా శారద ఆసుపత్రి ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్ళపల్లి మంజుల రమేష్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 10 ( ప్రజాపాలన ) : వార్డు ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యంగా ఉండాలనే లక్ష్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని కౌన్సిలర్ మాలె గాయత్రీ లక్ష్మణ్ అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని 31వ వార్డులో వార్డు కౌన్సిలర్ మాలె లక్ష్మణ్ ఆధ్వర్యంలో మా శారద ఆసుపత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్ళపల్లి మంజుల రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..వార్డులో దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న ప్రతి ఒక్కరు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని చైర్ పర్సన్ కోరారు. ఎప్పుడూ ప్రజల మధ్యే ఉంటూ, ప్రజల కోసం అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న కౌన్సిలర్ మాలె గాయత్రీ లక్ష్మణ్ దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, టీఆర్ఎస్ నేతలు లక్ష్మణ్, గిరీష్, నాగయ్య,కిశోర్,ధనుంజయ చారీ,అఖిల్ గౌడ్,మాణిక్ ప్రభు,మరియు వార్డు ప్రజలు మా శారదా హాస్పిటల్ డాక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో మాటూర్ హైస్కూల్ విద్యార్థులకు నోటుబుక్స్ పంపిణీ



మధిర, ఫిబ్రవరి 10 ప్రజాపాలన : మధిర మండలంలోని మాటూర్ హైస్కూల్ విద్యార్థుల కు లిమధిర సత్యసాయి సేవాసమితిలి జిల్లా కోఆర్డినేటర్ లిశ్రీ కోనా మోహనరావులి మరియు మధిర కన్వీనర్ లిమాటూరు వెంకట మురళీకృష్ణలి గార్ల చేతులమీదుగా నోటుబుక్స్, స్కేల్, పెన్స్ ఉచితంగా అందించటం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు లిశ్రీ %ణ%.సాయికృష్ణమాచార్యులు ఒక ప్రకటనలో తెలియజేసారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే నిరుపేద విద్యార్థులకు చేయూత నివ్వటం చాలా గొప్ప విషయంగా పేర్కొంటూ లిసత్య సాయి సేవాసమితి సభ్యులకులి ప్రత్యేక అభినందనలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మాటూర్ గ్రామ సర్పంచ్ మేడిశెట్టి లీలావతి, %ఎజ్ష% అడపాల వెంకటేశ్వర్లు, %ంఎష% చైర్మన్ మేడిశెట్టి రామకృష్ణారావు,కపిలవాయి సత్యనారాయణ రాజు, సేవాసమితి %వఇ% కన్వీనర్ కోటా రంగారావు, సభ్యులు కోనా గోపాలరావు, కృష్ణానాద్, పూల వెంకటేశ్వర్లు, %ంఎ%. మాబు,%వీ%.శ్రీహరి పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రామ మందిర నిర్మాణానికి భక్తులనుండి నిదుల సేకరణ నేటితో పూర్తి



మందమర్రి ఫిబ్రవరి 10 ప్రజాపాలన : అయోధ్యలో శ్రీ రామనికి దివ్య భవ్య మందిర నిర్మాణంలో ప్రతీ ఒక్క శ్రీరాముని భక్తుని కానుకలతో నిర్మాణం జరగాలన్న మహోన్నతమైన ఆలోచనతో మొదలు పెట్టిన రామ మందిర నిర్మాణానికి నిదుల సేకరణ జనవరి 20వ తేది నుండి మందమర్రి లో ప్రారంబమై ఫిబ్రవరి 10 వతేదితో ముగిస్తున్నట్లుగా శ్రీ రాముని సేవకులు, బిజెపి నాయకులు తెలిపారు. హిందువుల ఆరాధ్య దైవమైన శ్రీరామచంద్రుడు ఆదర్శప్రాయుడే కాదు హిందూ ధర్మాన్ని పాటించి మానవాళికి ఆదర్శంగా నిలిచిన పురుషుడు. శ్రీ రామ చంద్రుని ఆలయ నిర్మాణంలో తమ వంతు భాగస్వామ్యం ఉండే అవకాశం కలగడం తమ అదృష్టంగా భావించి ప్రతీ ఒక్కరూ భక్తి శ్రద్దలతో రామ మందిర నిర్మాణంలో భాగమవుతున్నారని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు డివి దీక్షితులు, తులసి మదన్, గాజుల ప్రతాప్, రామటెంకి దుర్గారాజ్, సిహెచ్ చంద్రమౌళి, ఉప్పరి జయంతి, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

మధిర, ఫిబ్రవరి 10 ప్రజాపాలన :దెందుకురు గ్రామానికి చెందిన %ఖ% పాపయ్య కు మధిర శాసన సభ్యులు %జూ% నేత మల్లు భట్టి విక్రమార్క సిఫార్సు మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ నుండి 27 వేల రూపాయల చెక్కును మధిర మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరంసెట్టి కిశోర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు వేణు, మధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు, మధిర పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జహంగీర్, మధిర పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు బిట్రా ఉద్దండయ్యా మరియు మైలవరపు చక్రి మొదలగు వారు పాల్గొన్నారు



ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | | | |
|---|---|---|---|---|
| తల్లనారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| డి. వరప్రసాద్ | - | తెల్లాపూర్ | - | 9553999990 |
| గణేష్ | - | బాలాపూర్ | - | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటచారి | - | మందమర్రి | - | 9440868581 |
| పి. లక్ష్మీనారాయణ గౌడ్ | - | కొల్చారం | - | 9912532909 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| టి. సురేష్‌చారి | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| అన్వర్ బాషా | - | కుత్బుల్లాపూర్ | - | 7993047109 |
| కళ్యాణ్ సి.ఎం. | - | కూకట్‌పల్లి | - | 7842672389 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| శైలజ | - | శేర్లింగంపల్లి | - | 8919627871 |
| సత్య కిషోర్ | - | సిద్దిపేట | - | 6309723472 |

## నువ్వులతో ... ఆరోగ్యం నవ్వంగా!

రుచి కోసమో, శక్తి కోసమో తినే నువ్వుల్లో ఔషధ గుణాలు కూడా ఎక్కువే. ప్రత్యేకించి స్త్రీలకు సంబంధించిన కొన్ని వ్యాధులను మందులతో పనిలేకుండానే నయం చేయగలిగే శక్తి వీటికి ఉంది. కాకపోతే వాటి రంగును బట్టి వాటి ఔషధ విలువల్లో కొంత తేడా ఉంటుంది. నలుపు, తెలుపు, ఎరుపు రంగుల్లో ఉండే నువ్వుల్లో నలుపు రంగు నువ్వులు వైద్యపరంగా ఎక్కువ ప్రామాణికమైనవి. నువ్వుల్ని ఏ రకంగా తీసుకున్నా, 50 గ్రాముల నువ్వుల్లోంచి శరీరానికి కావలసిన క్యాల్షియం లభిస్తుంది. మెనోపాజ్ తర్వాత ఏర్పడే క్యాల్షియం లోపాలను స్త్రీలు ఇలా పూరించుకోవచ్చు.

మొటిమలకు....

నువ్వుల నూనెకు సమానంగా ఆవు పాలు కలిపి అందులో చిటికెడు పసుపు వేయాలి. ఆ తర్వాత అదంతా పేస్ట్‌గా మారేదాకా వేడిచేయాలి. చల్లారాక ఆ పేస్ట్‌ను పట్టిస్తే, ముఖం మీదున్న మొటిమలు, బొడిపెలు తొలగిపోతాయి.

అతి మూత్రవ్యాధికి....

కొంత మంది స్త్రీలకు అతి మూత్ర వ్యాధి మొదలవుతుంది. ఆ స్థితిలో మందులతో పని లేకుండా, నువ్వుల వినియోగంతోనే ఆ సమస్యను నయం చేసుకోవచ్చు.

125 గ్రాముల నువ్వులకు 60 గ్రాముల గసగసాలు, 60 గ్రాముల వాము కలిపి ఒక మోస్తరుగా వేయించి ఆ తర్వాత మిక్సీలో వేసి చూర్ణం చేసుకుని గాజు పాత్రలో భద్ర పరుచుకోవాలి. అందులోంచి రోజుకు రెండు సార్లు రెండు చెంచాల పొడికి కాస్తంత చిటికెడు మిశ్రి పొడి కలిపి కొద్ది రోజుల పాటు తీసుకుంటే అతి మూత్ర వ్యా?ధి తగ్గుతుంది.కొద్దిరోజుల పాటు రోజూ ఒక చెంచా నువ్వులు చిటి కెడు వాము నమిలి తింటూ ఉ న్నా, అతి మూత్రవ్యాధి హరిస్తుంది.

పైల్స్ సమస్యకు....

గర్భిణిగా ఉన్నప్పుడు గానీ, ప్రసవం తర్వాత గానీ కొందరికి పైల్స్ సమస్య మొదలవుతుంది. ఇలాంటి వారు రోజూ రెండు చెంచాల నువ్వుల్ని తినేస్తే సమస్య తొలగిపోతుంది.

రుతుక్రమ దోషాలకు...

బహిష్టు వేళల్లో కొందరికి కడుపు నొప్పి వస్తూ ఉంటుంది. అలాంటి వారు నువ్వుల కషాయంలో కాస్తంత బెల్లం వేసుకుని సేవిస్తే ఆ సమస్య ఉండదు.

నొప్పి మరీ ఎక్కువగా వచ్చేవారు 8 చెంచాల నువ్వుల నూనెలో చిటికెడు మిరియాల పొడి, కాస్తంత బెల్లం వేసి ఆ ద్రావణం సగం అయ్యేదాకా మరిగించాలి. అది గోరువెచ్చగా మారాక, దాన్ని సేవించాలి. రోజుకు రెండు సార్లు సేవించాల్సిన ఈ ద్రావణాన్ని ప్రతిసారీ తాజాగానే తయారు చేసుకోవాలి.

# కొబ్బరి నూనెకు పెరిగిన డిమాండు

కేవలం మనం తలకు వాడే కొబ్బరి నూనె ఇప్పుడు బ్రహ్మాండమైన సంపూర్ణ ఆరోగ్యానికి దివ్యౌషధంగా మారింది. రెండు చెంచాలు కొబ్బరి నూనె తాగితే రోజుల్లోనే మీ ఆరోగ్య సమస్యలు మటుమాయమంటూ వీరమాచనేని రామకృష్ణ ప్రవేశపెట్టిన సరికొత్త ఆరోగ్య ప్రణాళిక ఫలితాల మాటెలా ఉన్నా, కోనసీమకు మాత్రం భలే కలిసొచ్చింది. తెలుగు రాష్ట్రాల్లో ఒక ఊపు ఊపుతున్న ఈ నూనె సేవనం.. కోనసీమ కొబ్బరి నూనెకు ఎనలేని డిమాండు తెచ్చిపెట్టింది. అధిక బరువు, మధుమేహం, హైబీపీ వంటి అనారోగ్యాలతో బాధపడుతున్న వారికి కొబ్బరి నూనె నివారణోపాయంగా మారింది. కేరళ మాదిరిగా కొబ్బరి నూనె వంటకాలూ చేస్తుండడంతో కొబ్బరినూనె విక్రయాలు జోరందుకున్నాయి. అంబాజీపేట కేంద్రం నుంచి స్వచ్ఛమైన కొబ్బరినూనె ఎగుమతులు పెరగడంతో వ్యాపారులకు మంచి ఆదాయాన్నిస్తోంది.

విజయవాడకు చెందిన వీరమాచినేని రామకృష్ణ కొబ్బరి నూనె వినియోగం ద్వారా ఎన్నో అనారోగ్య సమస్యల నివారణ అవుతాయని తేల్చిచెప్పడంతో ఇప్పుడు తెలుగు రాష్ట్రాల ప్రజల్లో చాలామంది ఆయన ప్రకటించిన డైట్‌పై దృష్టిసారించారు. దీనిలో భాగంగా కొబ్బరినూనె వినియోగంతోపాటు ఆ నూనెతో చేసిన వంటకాలు తినడం వల్ల రోగాల నుంచి విముక్తి పొందవచ్చునన్న ప్రచారం ప్రజల్లోకి చొచ్చుకుపోయింది. దాంతో కొబ్బరినూనెకు రోజురోజుకూ డిమాండు పెరుగుతోంది. ఎటువంటి కల్తీ లేకుండా స్వచ్ఛమైన కొబ్బరినూనెను వంటకాల్లో వినియోగించడం లేదా సేవించడంతోపాటు రామకృష్ణారావు చేసిన సూచనల మేరకు ఆరోగ్య నియమాలను పాటిస్తే అనేక రోగాలనుంచి విముక్తి పొందవచ్చని చెబుతున్నారు. దీనిలో భాగంగా అధిక బరువు తగ్గడం, మధుమేహం, హైబీపీ నివారణకు ఈ సూచనలు సత్ఫలితాలనిస్తున్నాయన్న ప్రచారం ఊపం దుకోవడంతో వివిధరకాల రోగగ్రస్తులు పెద్దఎత్తున వీరమాచినేని డైట్ పాటిస్తున్నారు.

ఈ నేపథ్యంలోనే 17న కాకినాడలో ప్రత్యేక సెమినార్‌ను వీరమాచినేని రామకృష్ణారావు నిర్వహించనున్నారు. కొబ్బరి నూనె సేవి ంచే రోగగ్రస్తులకు అనూహ్యమైన సత్ఫలితాలను సాధిస్తున్నట్టు ప్రచారం జోరుగా సాగుతుండడంతో కొబ్బరినూనెకు మార్కెట్‌లో మంచి డిమాండు పెరిగింది. ఇప్పుడు ఎక్కడికక్కడే ఆయిల్ మిల్లుల వద్ద స్వచ్ఛమైన కొబ్బరి నూనె అంటూ బాటిల్స్ పెట్టి విక్రయాలు జోరుగా చేస్తున్నారు. ప్రధానంగా గోదావరి జిల్లాలతోపాటు రాష్ట్రవ్యాప్తంగా అంబాజీపేట కొబ్బరి మార్కెట్‌కు ఒక విశిష్ట స్థానం ఉంది. ఈ కేంద్రంగా నిత్యం వందలాది లారీల్లో వివిధరకాల గ్రేడుల్లో కొబ్బరి సరుకు రవాణా సాగుతుంది. అలాగే





కొబ్బరినూనె మార్కెట్‌కూడా ప్రసిద్ధిచెందిన మార్కెట్‌గా బాసిల్లుతోంది. ఈ నేపథ్యంలో వైద్యుల సూచనల మేరకు కొబ్బరి నూనె విక్రయాలు జోరుగా పెరుగుతున్నట్టు వ్యాపారులు చెబుతున్నారు. ఏడు నెలలపాటు నిల్వచేసిన కొబ్బరికాయల కుడకల ద్వారా స్వచ్ఛమైన కొబ్బరినూనెను తయారు చేస్తున్నారు. వందకిలోల కొబ్బరి కొడితే 55నుంచి 60కిలోల వరకు స్వచ్ఛమైన కొబ్బరి నూనె ఉత్పత్తి అవుతుంది. గతంలోకంటే ఇప్పుడు కొబ్బరి నూనెకు ప్రాచుర్యం పెరగడం వల్ల మార్కెట్ ధరల్లో మార్పు కనిపిస్తోంది. గతంలో కిలో కొబ్బరినూనె రూ.280 ఉండేది. ఇప్పుడు రూ.320లకు చేరింది.

ఎక్కడికక్కడే కొబ్బరినూనె బాటిల్స్‌ను సిద్ధంచేసి జోరుగా విక్రయిస్తున్నారు. విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, తిరుపతితోపాటు తెలంగాణ రాష్ట్ర రాజధాని అయిన హైదరాబాద్‌కు కొబ్బరినూనె బాటిల్స్ రవాణా భారీగా సాగుతోంది. ఎందుకు కొనుగోలు చేస్తున్నారని కొందరు వినియోగదారులను ప్రశ్నిస్తే వెయిట్‌లాస్, షుగరు నుంచి విముక్తి పొందేందుకు ఈ ప్రక్రియ కీలకంగా మారి సత్ఫలితాలనిస్తుందని, అందుకే తాము వినియోగిస్తున్నట్టు చెబుతున్నారు. మొత్తంమీద వీరమాచినేని రామకృష్ణ ఆరోగ్యసూత్రాల ప్రభావం కొబ్బరినూనె మార్కెట్‌పై విపరీతమైన ప్రభావం చూపడం పట్ల అటు వ్యాపారులు, ఇటు రైతులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

పెరిగిన అమ్మకాలు

వైద్యుల సూచనలతో వివిధరోగాల బారినపడ్డవారు కొబ్బరినూనె వినియోగంపై పడ్డారు. కొబ్బరినూనెతో వంటకాలతోపాటు తేనీటితో సేవించడం వంటివాటిని వినియోగించడంవల్ల స్వచ్ఛమైన కొబ్బరినూనెకు డిమాండు పెరిగింది. అనేక ప్రాంతాలనుంచి వచ్చినవారు నిల్వచేసిన కొబ్బరిసరుకును నేరుగా కొనుగోలు చేసి ఆడించుకునేందుకు కూడా పట్టుకెళుతున్నారు. విజయవాడ వైద్యులు చేసిన సూచనతో కొబ్బరినూనె వైద్యంపట్ల ప్రజలు ఆకర్షితులవుతున్నారు.

గెల్లి సంతోష్, కొబ్బరినూనె వ్యాపారి

కొబ్బరినూనె వైద్యంతో సత్ఫలితం

వీరమాచినేని వైద్యవిధానంలో భాగంగా కొబ్బరినూనెతో ద్రవపదార్థాలను సేవించడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం సిద్ధించింది. రోజుకు 75నుంచి 100గ్రాముల కొబ్బరి నూనెను వివిధరూపాల్లో తీసుకోవడం జరుగుతోంది. వైద్యవిధానంలో తాగునీటితోపాటు కొబ్బరినూనె ప్రాధాన్యత ఎక్కువ. నెలరోజులపాటు ఈ వైద్యం కొనసాగించా. 84 కిలోల బరువునుంచి 76కిలోలకు తగ్గడంతోపాటు కొలెస్ట్రాల్ అదుపులోకి వచ్చింది.

జక్కం వెంకటకృష్ణారావు, అమలాపురం

# నవ్వు ఒక ఇంధనం

వాదనలు, ఘర్షణకు బీజం వేస్తాయి. హాస్యం ఘర్షణను నివారిస్తుంది. శత్రువులుగా మారే పరిస్థితిని అడ్డుకుని వారిని మరింత సన్నిహిత మిత్రులుగా మారుస్తుంది. అందుకే పిల్లల్నించి పెద్దల దాకా ఆ విద్యను అభ్యసించాలి. అప్పుడే జీవితం నవ్వుల నావ అవుతుంది అంటున్నారు నిపుణులు.

ఘర్షణకు తావిచ్చే ఏ మాటైనా ఆ వైపునుంచి చూస్తే నవ్వు తెప్పిస్తుంది. కూతురు పెళ్లి సంబంధం కోసం వెళ్లిన దంపతులిద్దరూ అబ్బాయి ఇంటినుంచి బయటికొచ్చేశారు. ఎంత సేపైనా ఆ విషయమైన తన భార్య ఏమీ మాట్లాడటం లేదు. ఆ విషయాన్ని గమనించిన భర్త "ఏమిటి? నీ మనసులోంచి ఏమాటా బయటికి రావడం లేదు?" అన్నాడు భర్త,. అబ్బాయి అన్ని విధాలా బాగా నచ్చాడండి. కాకపోతే నవ్వినప్పుడు దంతాలు అదోలా బయటికి వచ్చేస్తున్నాయి. అదే నాకు నచ్చలేదు" అంది ఎంతో బరువుగా. ఆ వెంటనే భర్త "ఓ సాధ్వీమణీ! నేను నిన్ను పెళ్లి చేసుకుని ఇంత కాలమయ్యింది. ఏ నాడైనా నేను నవ్వానా చెప్పు. నవ్వినప్పుడు కదా ఆ సమస్య. నవ్వే ఆ అవకాశమే లేకుండా పోతే ఇక సమస్యేముంది?" అన్నాడు. అంత అసహనం ఎటుపోయిందో గానీ, ఒక్కసారిగా పకపకా నవ్వేసింది. ఆమాటకు మరెవరో అయితే విసురుగా మరేదైనా అనేయవచ్చు. అది చిన్నదో పెద్దదో ఒక ఘర్షణకే దారి తీయవచ్చు. ప్రతి సంబంధానికీ ఇలా ఏదో ఒక వంక పెడుతూపోతే ఇక జీవితంలో అమ్మాయికి పెళ్లి కాదు'' అంటూ ఏమైనా అనేయువచ్చు. అలా కాకుండా ఆవలికోణంలోంచి ఒక మాట అనేసి ఆమెను నవ్వించాడు. అప్రధాన మైన వాటి గురించి అంత పట్టించుకోవలసిన అవసరమేమీ లేదని తేల్చేశాడు. వాస్తవానికి దంపతుల మధ్య తలెత్తే చాలా ఘర్షణల వెనుక అతి చిన్న కారణాలే ఉంటాయి. ఆ విషయాన్ని ఆవేశంలో ముంచితే అగ్నిగుండమవుతుంది. చాతుర్యాన్ని జోడిస్తే నవ్వుల జల్లు కురుస్తుంది. ఏమైనా కుటుంబ బంధాలైనా, ఏ ఇతర మానవ సంబంధాలైనా హాయిగా సాగిపోవడంలో హాస్యం పాత్ర ఎంతో కీలకంగా ఉంటుంది. హాస్యానికి తావులేని కుటుంబాల్లోనే ఘర్షణలు ఎక్కువగా ఉంటాయి. పలు రకాల సంక్లిష్ట పరిస్థితుల్ని సరళతరం చేయడమే కాకుండా, కొన్ని రకాల మనస్పర్థల్ని దూరం చేయడానికి కూడా హాస్యం గొప్ప ఔషధంలా పనిచేస్తుంది.



మలుపు తిప్పితే చాలు

ఏ మాటకైనా కాస్తంత అతిశయోక్తిని జోడిస్తే అది నవ్వుపుట్టిస్తుంది. గుండెల మీద కుంపటిగా మారబోయే విషయాన్ని గులాబిపూవుగా మార్చేస్తుంది. అటు శారీరకంగా, ఇటు మానసికంగా నవ్వుతో కలిగే లాభాలు అనేకం. వాటిలో

అన్నిటికన్నా ముఖ్యంగా నవ్వు జటిలమైన విషయాల్ని సరళతరం చేస్తుంది. సృజనాత్మకంగా ఆలోచించేందుకు బాగా తోడ్పడుతుంది.

శారీరక, మానసిక ఒత్తిళ్లను తగ్గిస్తుంది.

గుండె వేగాన్ని, రక్తపోటును తగ్గించడం ద్వారా ఉపశమనాన్ని కలిగిస్తుంది.

ఇతరులతో నీ అనుబంధాల్ని పెంచి ఒంటరితనం లేకుండా చేస్తుంది.

నవ్వుతున్నప్పుడు ఎండార్ఫిన్ హార్మోన్లు విడుదల అవుతాయి. అవి పెయిన్ కిల్లర్లుగా పనిచేస్తాయి.

హానికారకాల్ని అంతమొందించే లింఫోసైట్స్‌నీ, ఎసిటీహెచ్ లాంటి యాంటీబాడీలను, ఇమ్యూనోగ్లోబలిన్ పరిమాణాల్నీ నవ్వు పెంచుతుంది.

శరీరంలో రక్తప్రసరణను, జీర్ణశక్తినీ పెంచుతుంది.

వ్యాధినిరోధక శక్తిని దెబ్బతీసే కార్టిజాల్ హార్మోన్‌ను తగ్గిస్తుంది.

కుటుంబ సభ్యుల మధ్య సాన్నిహిత్యాన్ని పెంచుతుంది.

హాస్య చతురత కొందరిలో సహజంగానే ఉండవచ్చు. మిగతా వాళ్లు సాధన ద్వారా ఆ నైపుణ్యాన్ని సాధించవచ్చు. మాట్లాడే ప్రతిమాటనూ ముందే సిద్ధం చేసుకుని పెట్టుకుంటారా ఎవరైనా? అప్పటికప్పుడు నోటికి ఏదొస్తే అది మాట్లాడటమే కదా పని? అందుకే వాటిలో కొన్ని వాక్యాలు సజావుగానే ఉన్నా, మరికొన్ని అపశ్రుతులు కూడా రావచ్చు. ఇలా అనేశానేమిటి? అని నాలుక కరుచుకునే సరికే నిమిషాలు గడిచిపోతాయి. ఈలోగా ఎదుటి వారు మనస్తాపానికి గురికావడమూ అయిపోతుంది. విపరీతమైన అంతర్మథనంతో దొర్లిన తప్పు మాటకు 'సారీ' చెప్పే స్థితిలో కూడా ఉండరు. కాకపోతే ఆ మాట ఉద్దేశపూర్వకంగా అన్నదేమీ కాదనే విషయం అక్కడున్న వారందరికీ అర్థమవుతూనే ఉంటుంది. అలాంటి సమయంలో పక్కనున్న వాళ్లు ఆ మాటకు ఆవలి వైపునుండే హాస్యాన్ని వెలికి తీయాలి.

పిల్లల్లో హాస్య చతురత

పసితనం నుంచే హాస్యం ప్రాముఖ్యత గురించి తెలియకపోతే, ఆ తర్వాత ఆ నైపుణ్యాన్ని సాధిపంచడం కొంత కష్టమే అవుతుంది. అందుకే బాల్యంలోనే పిల్లల్లో ఆ బీజాలు నాటాలి. అందుకు అవసరమైన మెలుకువలను కూడా వారికి నేర్పాలి. పిల్లల్లో ఆ తత్వం కొరవడుతున్నప్పుడు....

హాస్య పత్రికల్ని, కార్టూన్స్, కామిక్స్, కామెడీ డివిడిలు వారికి అందుబాటులో ఉంచాలి.

ప్రతి విషయానికీ ఒకవైపు సీరియస్ అంశాలు ఉన్నట్లే, రెండవ వైపున హాస్యకారకమైన అంశాలు కూడా ఉంటాయనే దృక్కోణం పిల్లల్లో పెంచాలి. ఈ విషయం బోధపడటానికి ఆ వివరాలు అందించే కథలు కానీ, కామిక్స్ కానీ వారికి చెప్పాలి. తక్షణమే స్పందించి చతురోక్తులు విసిరే నైపుణ్యాన్ని వారికి అందించాలి. జంతు ప్రదర్శనశాలకు తీసుకెళ్లి కోతుల్లాంటి జంతువుల కొంటె చేష్టల్ని చూపాలి. ప్రతి సన్నివేశంలోనూ, సంఘటనలోనూ దాగి ఉండే హాస్యాన్ని గుర్తించమని చెప్పాలి.

హాస్యరసమైన పాటల్ని పాడించాలి.

పిల్లల టేబుల్స్ మీద కార్టూన్ బొమ్మలను అతికించాలి.

రాత్రి భోజనం సమయంలో ప్రతి ఒక్కరూ ఒక జోక్ చెప్పాలనే నియయం పెట్టాలి. ఏ విషయంలోనైనా వాదన తీవ్రమవుతున్నప్పుడు అందులోని హాస్యాస్పద అంశాల్ని లేవనెత్తే వివేకం వారిలో పెంచాలి. తీవ్రమైన నిశ్శబ్దం ఆవరించినప్పుడు హాస్యంతో దాన్ని ఎలా ఛేదించాలో కథల ద్వారా వారికి నేర్పాలి. బాల్యం నుంచే వారిలో ఈ నైపుణ్యం పెరిగితే పెద్దయ్యాక ఎదురయ్యే పలు సమస్యల్ని వారు అవలీలగా పరిష్కరించుకోగలుగుతారు.

# శక్తి తెలిస్తే ఒత్తిళ్లు మాయం



అవరోధాలు ఎదురవ్వగానే కొందరు అంతులేని మానసిక ఒత్తిడికి గురవుతారు. దానికి కారణం ఆ అవరోధాల్ని అధిగమించడం తమ వల్ల కాదనుకోవడమే. అధిగమించడం అనేది చాలా కష్టమైనదిగా, ఒక్కోసారి అసాధ్యమైనదిగా అనుకోవడం మరో కారణం. అలా కాకుండా ఎంతటి అవరోధాన్నయినా అధిగమించే శక్తి ప్రతి ఒక్కరిలోనూ ఉంటుందని, అప్పటిదాకా నిక్షిప్తంగానే ఉన్నా అవసరం ఏర్పడినప్పుడు అది ప్రత్యక్షమవుతుందని తెలిసినప్పుడు ఒత్తిళ్లన్నీ మాయమై అన్నింటి కీ అతీతంగా విజయపథంలో సాగిపోతారంటున్నారు నిపుణులు. 'మానసిక ఒత్తిడి' ఇది ఎవరూ వినని కొత్త మాటేమీ కాదు. ఈ మాట ప్రతి రోజూ చెవుల్లోనో, మనసులోనో ప్రతిధ్వనించేదే. అత్యధికుల్ని వేధిస్తున్న ఈ మానసిక ఒత్తిడి అసలు మూలాలేమిటి అంటే, ప్రశ్నంత సులువు కాదు సమాధానం చెప్పడం. నిజానికి సమాజానికి ఎన్ని కోణాలు ఉన్నాయో మానసిక ఒత్తిడికి కూడా అన్ని కోణాలున్నాయి. ఒకవేళ స్థూలంగా కాకుండా, సూక్ష్మంగా చెప్పుకోవాల్సి వస్తే మానసిక ఒత్తిళ్లకు రెండు ప్రధాన కారణాలు ఉంటాయి. ఎదురైన సవాలును ఎదుర్కొనే శక్తి లేకపోవడం ఒక కారణమైతే, ఆ శక్తి తనలో ఉండి కూడా లేదనుకోవడం మరో కారణం. ఆ శక్తి నిజంగానే లేకపోతే లేదనుకోవడం మామూలు విషయమే కావచ్చు. కానీ, శక్తి ఉండి కూడా కొందరు లేదని ఎందుకనుకుంటారు? ఎందుకంటే చాలాసార్లు ఆ శక్తిని వినియోగించే సందర్భం వచ్చే దాకా ఆ శక్తి తనలో ఉన్నట్లు తెలిసే అవకాశం ఉండదు కాబట్టి. అందుకే అంత శక్తి నాలో లేదులే అనుకుని, ఆ సవాలును ఎదుర్కోవడానికి గానీ, ఆ సంక్షోభాన్ని ఛేదించే ప్రయత్నం గానీ చేయరు. అందుకే ఒక అద్భుతమైన విజయాన్ని సాధించిన వారు "అంత శక్తి నాలో ఉందన్న విషయం ఆ విజయం నన్ను వరించేదాకా నాకే తెలియదు'' అంటూ ఉంటారు. ఒకవేళ నిజంగానే అంతటి శక్తి లేకపోతే ఆ తర్వాతైనా ఆ శక్తిని సమకూర్చుకునే ప్రయత్నాలు చేయాలి.

అఖండతలో అయోమయం

శక్తి అనేది ఎప్పుడూ ఒక ప్రవాహంలా ఉండదు. పిల్ల కాలువల్నీ, చెరువుల్నీ, నదుల్నీ, సముద్రాల్ని సైతం జలమయం చేసే మహా ప్రక్రియ కూడా ఒక్కొక్క వాన చుక్కతోనే కదా మొదలవుతుంది. ఎంతో పెద్ద నదిని దాటే నావే అయినా ఒక్కొక్క అడుగే కదా ముందుకు సాగుతుంది. ఏ నావికుడైనా ఇంత చిన్న నౌకతో ఇంతటి సముద్రాన్ని ఎలా దాటేస్తాననుకుంటే కొంత దూరం వెళ్లి కూడా వెనక్కి తిరిగి వచ్చేస్తారు. దాటేది ఒక మహా సముద్రాన్ని సుమా అనుకున్న మరుక్షణమే ఎవరికైనా దడ పుట్టడం ఖాయం. ఆ వెంటనే తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురి కావడం ఖాయం. మనం వెళ్లే రహదారిని మైళ్ల కింద, కిలో మీటర్ల కింద, ఫర్లాంగుల కింద విడగొట్టుకున్నట్లే నదిని కొన్ని పాయలు పాయలుగా చూడాలి. అలా కాకుండా అఖండంగా చూస్తే ఏదైనా భయపెడుతుంది. భరించలేని మానసిక ఒత్తిడికి గురిచేస్తుంది. ఏ రాతి గుట్టనైనా ఎవరూ ఏకభిగిన అనుకున్న చోటికి తరలించలేరు. దాన్ని ముక్కలు ముక్కలుగా పగుల గొట్టి ఆ తర్వాత కట్టుడు రాయిగానో, కంకర గానో ఇసుక గానో మార్చి తీసుకు వెళతారు. గుట్టను నేల మట్టం చేయడం అన్నది దాన్ని ముక్కలుగా విడగొట్టడం ద్వారా సాధ్యం అవుతుందని గ్రహించినప్పుడు ధైర్యం వస్తుంది.

పరిధి పెరగకపోతే...!

ఇరుక్కుపోయిన భావన కూడా తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురిచేస్తుంది. పది పుస్తకాలు పట్టే సంచిలో 20 పుస్తకాలు పెట్టాలని వాటన్నిటినీ అందులోకి కుక్కాలని ప్రయత్నిస్తే ఏమవుతుంది? ఆ సంచి పిగిలిపోతుంది.

దానికి లోలోపల గొణుక్కూ ఉండిపోవడం కాదు ఆ పుస్తకాలు అవలీలగా పెట్టే పెద్ద సంచీ ఏర్పాటు చేసుకోవాలి. అప్పుడింక సంచీ పిగిలిపోయే అవకాశమే ఉండదు. ఒక సమస్యను ఎదుర్కోవడానికి మన వద్దనున్న వ్యూహాలు, ప్రణాళికలు సరిపోవని అనిపించినప్పుడే మనసు ఒత్తిడికి గురవుతుంది. దిగులు, ఆందోళనా మొదలవుతాయి. నిజానికి ఆ స్థితిలో మరిన్ని వ్యూహాలు పన్నడంలో నిమగ్నమవ్వాలి. మరిన్ని పగడ్బందీ ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలి. దాంతో అప్పటిదాకా ఎంతో భారమనిపించినవి అత్యంత తేలికగా అనిపిస్తాయి. మహా సంక్లిష్టమనిపించినవి ఎంతో సరళంగా అనిపిస్తాయి.

కష్టాల భయంతోనే....

అవరోధాలన్నా, కష్టాలన్నా చాలా మందికి ఎక్కడలేని భయం. ఈ భయమే చాలా మందిని మానసిక ఒత్తిడికి గురిచేస్తుంది. అయినా ఏ అవరోధాలూ లేని మార్గమేదైనా ఉంటుందా? ఒకవేళ ఏ ఒక్క అవరోధమూ లేని మార్గమేదైనా మీ ముందు ఉంటే అది మిమ్మల్ని ఏ తీరమూ చేర్చదనేది వాస్తవం. ఆ మార్గంలో నడిస్తే అంతిమంగా ఏం మిగులుతుంది? ఎన్ని వేల మైళ్లో నడిచి ఎడారిని చేరుకున్నట్లుగా ఉంటుంది. అవరోధాలు కొందరిని రెండు ముక్కలుగా నరికేస్తాయి. మరికొందరిని అవి జీవితపు శిఖరాగ్రాలుగా చేరుస్తాయి. ముక్కలైపోయిన వాళ్లంతా అవరోధాల్ని విధ్వంసకాలుగా భావించిన వారే. శిఖరాలకు చేరిన వారంతా అవరోధాల్ని గొప్ప అవకాశాలుగా భావించిన వారే. పర్వతారోహణ అనేది పర్వతం చెరికలుగా, పొరలు పొరలుగా ఉంటే సాధ్యమవుతుంది కానీ, పర్వతమంతా నునుపెక్కి ఉంటే జారిపడిపోవడమే కదా మిగిలేది? అవరో?ధం మనల్ని కూలదోస్తుందనుకుంటే ఎవరినైనా అది మనసు విపరీతమైన ఒత్తిడికి గురిచేస్తుంది. అలా కాకుండా అవరోధాలు విజయసోపానాలనుకుంటే, అవరోధాలు అద్భుతమైన స్ఫూర్తిని నింపుతాయి. అనంతమైన శక్తికి ఆలవాలం చేస్తాయి.

# కొబ్బరినీళ్లతో ఆరోగ్యం

సహజంగానే కొబ్బరినీళ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఇక వేసవిలో కొబ్బరి నీళ్లు ఇచ్చే సాంత్వన అంతా ఇంతా కాదు. నిత్యం కొబ్బరి నీళ్లు తాగడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు చాలా ఉన్నాయి. అవేమిటంటే...

చూడటానికి మామూలు నీళ్లలాగే కనిపించే కొబ్బరినీళ్లల్లో ప్రొటీన్లు, కొవ్వు, పిండిపదార్థాలు, డయటరీ ఫైబర్‌లతో పాటు కాల్షియం, మెగ్నీషియం, ఐరన్ వంటి మినరల్స్ ఉన్నాయి.

విటమిన్–సి, బి6, ఇ, కె, థియామిన్, రిబోఫ్లేవిన్, ఫోలేట్ వంటివి ఉన్నాయి.

కొబ్బరినీళ్లు ఎలక్ట్రోలైట్స్‌గా పనిచేస్తాయి. శరీరంలోని నీటి పరిమాణాన్ని సమతుల్యం చేస్తాయి.

గాస్ట్రోఎంటరైటిస్, వాంతులు, నీళ్లవిరోచనాలను తగ్గిస్తాయి.

కొబ్బరి నీళ్లల్లో యాంటి ఇన్ఫెక్షన్ గుణాలుండడం వల్ల రకరకాల ఇన్ఫెక్షన్లపై బాగా పనిచేస్తాయి.

లేత కొబ్బరిబోండాంలోని నీళ్లు కలరా నిరోధంలో బాగా పనిచేస్తాయి.

రెండు గ్లాసుల కొబ్బరినీళ్లల్లో నాలుగు టీస్పూన్ల నిమ్మరసం వేసి తాగితే ఎంతో మంచిది. ఈ డ్రింకు తాగడం వల్ల శరీరంలోని ఎలక్ట్రొలైట్స్ సమతుల్యమవుతాయి.

ఎక్కువ కొలెస్ట్రాల్ శరీరంలో పేరుకుని పోకుండా నిరోధిస్తాయి. శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తాయి.

కొబ్బరినీళ్లు గుండె ఆరోగ్యానికి కూడా ఎంతో మంచిది.

మూత్రనాళ ఇన్ఫెక్షన్లను తగ్గిస్తాయి.

రక్తపోటును నిరోధిస్తుంది.

కొబ్బరినీళ్లల్లో యాంటాక్సిడెంట్లు ఉన్నాయి. ఇవి కాలేయంలోని టాక్సిన్లను అరికడతాయి.

పోస్ట్ మెనోపాజల్ సింప్టమ్స్‌ను తగ్గించడంలో కొబ్బరినీళ్లు బాగా పనిచేస్తాయి.

గాయాల తీవ్రతను తగ్గిస్తాయి.

బ్లడ్ షుగర్‌ను బ్యాలెన్స్ చేయడమేగాక రక్తప్రసరణ చక్కగా జరిగేలా చేస్తాయి.కిడ్నీలో రాళ్లను కరిగించే లక్షణాలు ఈ నీళ్లలో ఉన్నాయి.



కొబ్బరి నీళ్ల కొవ్వును కరిగించడమేగాక బరువును తగ్గిస్తాయి.

# పెళ్లిరోజు.. మహేష్‌బాబుకు నమ్రత స్వీట్ గిఫ్ట్!



'ఏ కంప్లీట్ ఫ్యామిలీ మెన్' అనే పదానికి ఉదాహరణ కావాలంటే.. సూపర్‌స్టార్ మహేష్ బాబును చూపిస్తే సరిపోతుంది. కెరీర్లో ఎంత బిజీగా ఉన్నప్పటికీ.. కుటుంబానికి ఆయన కేటాయించే సమయం చాలా గొప్పగా ఉంటుంది. ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నా.. ఫ్యామిలీకి క్వాలిటీ టైంను కేటాయిస్తాడు ప్రిన్స్. భార్య పిల్లలతో కలిసి వీలు కుదిరినప్పుడల్లా విహార యాత్రలకు కూడా వెళుతుంటాడు మహేష్. కుటుంబ సభ్యులు సైతం.. మహేష్ ను కూడా అలాగే చూస్తారు. అందుకే.. టాలీవుడ్లోని అత్యంత అన్యోన్యమైన జంటగా మహేష్-నమ్రత నిలిచారు. వీరు ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారు. కాగా.. బుధవారం వీరి వివాహ వార్షికోత్సవం. ఈ సందర్భంగా నమ్రత సోషల్ మీడియా ద్వారా మహేష్కు విషెస్ చెప్పారు. ఈ సందర్భంగా తన భావోద్వేగాన్ని మాటల్లో వ్యక్తం చేశారు. '16 ఏళ్లు చాలా సులభంగా గడిచిపోయాయి. బలమైన ప్రేమ నమ్మకం విశ్వాసం కలయికతో మన వైవాహిక జీవితం రూపుదిద్దుకుంది. వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు మహేష్ బాబు. నిన్ను మరింత ఎక్కువగా ప్రేమిస్తున్నాను' అని నమ్రత ట్వీట్ చేశారు. ఈ ట్వీట్ కు మహేష్ను ముద్దు పెట్టుకుంటున్న ఫొటోను కూడా షేర్ చేశారు నమ్రత. ఇప్పుడు ఈ ఫొటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. నెటిజన్లు ఈ జంటకు విషెస్ తెలియజేస్తు న్నారు.

# కోలకళ్ల కుర్రది నీలిరంగు చీర కడితే..!



వెండిమబ్బులు నీలాకాశాన్ని కప్పుకోవడం .. మంచుకొండలు నీలి సముద్రాన్ని చీరలా చుట్టుకోవడం ఎప్పుడైనా చూశారా? పోనీ నీలి రెక్కల హంసనుగానీ .. తెల్ల రెక్కల నెమలినిగాని చూశారా? ఎక్కడా కనిపించలేదా? ఇలాంటి అందాలు అరుదుగా మాత్రమే కనిపిస్తూ ఉంటాయి .. అవి చూడటం మిస్ అవుతామనే ఉద్దేశంతోనే ఆ అందాలన్నింటినీ కలుపుకుని అనూ ఇమ్మాన్యుయేల్ లాంటి అమ్మాయిలు ఇలపైకి ఇలా దిగిపోతుంటారు .. వాలు కళ్లతో వాలిపోతుంటారు. పడుచు గుండెలను పాలకుండలుగా చేసుకుని అందులో పంచదారలా కలిసిపోతుంటారు. అనూ ఇమ్మాన్యుయేల్ ఈ మధ్య సోషల్ మీడియాలో చురుగ్గానే ఉంటుంది. అడిగి తెలుసుకోవడం మొహమాటమైతే చూసి నేర్చుకోమని సెలవిచ్చారు పెద్దలు. ప్రస్తుతం ఈ విషయంలో ఈ సుందరి అదే కాన్సెప్టును ఫాలో అవుతున్నట్టుగా ఉంది. ఒక్కో బ్యూటిఫుల్ లుక్ ను ఇన్ స్టాలో వదులుతూ గ్యాపు ఇవ్వకుండా కుర్రాళ్లను ల్యాపు టాపుల ముందు కూర్చుండబెట్టేస్తోంది. తాజాగా ఆమె బ్లూ కలర్ శారీలో దిగిన ఫొటోలు వదిలింది. ఆ అందాల ఘాటుకు .. ఆ చూపుల స్వీటుకు షుగర్లు .. బీపీలు పెరిగిపోతున్నాయి. అనూ ఇమ్మాన్యుయేల్ తొలి సినిమాతోనే ఆకట్టుకుంది. ఆ తరువాత అవకాశాలను కూడా బాగానే అందుకుంది. అయితే ఆశించినస్థాయిలో విజయాలు దక్కలేదు. దాంతో అవకాశాలు తగ్గుతూ వచ్చాయి. అయినా తన గ్లామర్ పై తనకి గల నమ్మకంతో గట్టిగానే నిలదొక్కుకోవడానికి ప్రయత్నాలు చేస్తోంది. ఇటీవల చేసిన 'అల్లుడు అదుర్స్' కలిసిరాకపోయినా 'మహాసముద్రం'తో మరోసారి తన అదృష్టాన్ని పరీక్షించుకునే పనిలో ఉంది. ఇన్ స్టాలో ఆమె తాజాగా పోస్ట్ చేసిన ఫొటోలోని లుక్ చూస్తుంటే 'అవకాశాలు తగ్గాయేమోగానీ .. అందాలు తగ్గలేదు బాసూ' అన్నట్టుగా లేదూ!

# బడా డైరెక్టర్.. పవర్ స్టార్ మూవీలో స్పెషల్ రోల్ చేస్తున్నాడా?

గతేడాది మలయాళంలో విడుదలై బ్లాక్ బస్టర్ అందుకున్న చిత్రం 'అయ్యప్పనుమ్ కోషియం'. ఈ సినిమా ఇప్పుడు తెలుగులో నిర్మాత సూర్యదేవర నాగవంశీ రీమేక్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఎప్పుడో తెలుగు రీమేక్ రైట్స్ సొంతం చేసుకున్నారు కానీ ఇంతవరకు సినిమా పూర్తికాలేదు. ముఖ్యంగా ఇద్దరు వ్యక్తుల చుట్టూనే తిరిగే ఈ సినిమాలో మద్యానికి బానిసైన ఒక రిటైర్డ్ హవాల్దారుకి అతన్ని అరెస్ట్ చేసిన పోలీస్ అధికారికి మధ్య బలమైన ఇగోల చుట్టూ ఈ కథాంశం సాగుతుంది. ఈ సినిమాలో పోలీస్ అయ్యప్పన్ పాత్రలో బిజుమీనన్ కోషి పాత్రలో పృథ్వీరాజ్ సుకుమారన్ నటించాడు.



అయితే తెలుగు రీమేక్ లో పృథ్వీరాజ్ పాత్రలో రానా అయ్యప్పన్ పాత్రలో పవన్ కళ్యాణ్ నటించనున్నారు. ఇటీవలే పూజా కార్యక్రమం ముగించుకున్న ఈ సినిమా షూటింగ్ ప్రారంభ దశలో ఉంది. సాగర్ కే. చంద్ర దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకు త్రివిక్రమ్ స్క్రీన్ ప్లే డైలాగ్స్ రాసారు. ఈ సినిమాలో రానా భార్య పాత్రలో ఐశ్వర్యరాజేష్ ఓకే అయింది. అయితే ఇంకా పవన్ కళ్యాణ్ భార్య పాత్రలో ఎవరు నటిస్తారనేది తెలియాల్సి ఉంది. ఇదిలా ఉండగా తాజాగా ఏకే రీమేక్ లో ఓ క్యారెక్టర్లో ప్రముఖ డైరెక్టర్ నటిస్తారని వార్తలు వినిపిస్తున్నాయి. డైరెక్టర్ వివి వినాయక్ ఈ సినిమాలో ఓ స్పెషల్ క్యారెక్టర్ పోషించనున్నట్లు తెలుస్తుంది. ఎందుకంటే ఆయనకు యాక్టింగ్ మీద ఇంటరెస్ట్ ఉంది అనే విషయం తెలిసిందే. ఇదివరకు ఠాగూర్ శీనయ్య సినిమాలలో నటించాడు. అయితే ఇప్పుడు పవన్ కళ్యాణ్ సినిమాలో నటిస్తారనే వార్తకు చిత్రబృందం నుండి జవాబు రావాల్సి ఉంది. అధికారిక ప్రకటన వచ్చేవరకు వెయిట్ చేయాల్సిందే. తమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాకు ప్రసాద్ మూరెళ్ల సినిమాటోగ్రఫీ బాధ్యతలు చేపడుతున్నారు.

# రామ్ చరణ్‌పై క్రష్ ఉందన్న కుర్ర బ్యూటీ..!



మెగా మేనల్లుడు వైష్ణవ్ తేజ్ సరసన ఉప్పెన చిత్రంలో నటించింది కన్నడ బ్యూటీ కృతి శెట్టి. తొలి ప్రయత్నమే కుర్రకారును వలపు దోపిడీతో కట్టి పడేసింది. కృతి అంటే బోయ్స్ లో విపరీతమైన క్రేజు నెలకొంది. డెబ్యూ మూవీ ఇంకా రిలీజ్ కాక ముందే అంతటి ఫాలోయింగ్ ఇటీవల వేరొక బ్యూటీకి లేనేలేదేమో! అన్నట్టు ఈ అమ్మడి క్రష్ ఎవరిపై..? ఎవరి సరసన అవకాశం వస్తే నటించాలనుంది? అంటూ ప్రశ్నిస్తే నిర్మొహమాటంగా మనసులో ఉన్న మాటల్ని చెప్పేసింది. క్రష్ ఎవరిపై ఉంది?అంటే.. రామ్ చరణ్ పై అని ఠకీమని చెప్పేసింది. అలాగే రామ్ చరణ్ సరసన నటించాలనుందన్న ఆసక్తిని దాచుకోలేదు ఈ బ్యూటీ. గొప్ప నటుడు వైష్ణవ్ తేజ్ అయితే అందమైన హీరో మహేష్ బాబు అంటూ మనసులో మాట చెప్పింది. వైష్ణవ్ తేజ్ ని మూడు మాటలలో చెబుతూ...అతను మధురమైనవాడని చాలా ప్రశాంతంగా ఉండే గొప్ప నటుడు అని పొగిడేసింది. మంచి నటిగా లేదా ధనవంతురాలైన నటి అవుతారా? అని ప్రశ్నిస్తే.. మంచి నటి అవుతానని కృతి అంది.

# 80లలో శ్రీదేవి ఫ్యాషన్‌నే జాన్వీ ఫాలో చేస్తోందా?



అతిలోక సుందరి శ్రీదేవి నటవారసురాలు జాన్వీ కపూర్ మామ్ ఆశల్ని వమ్ము కానివ్వకుండా సినీప్రపంచంలో కథానాయికగా దూసుకుపోతోంది. అయితే నాటి మేటి ఫ్యాషనిస్టాగా శ్రీదేవి వారసత్వాన్ని కూడా జాన్వీ నిలబెడుతోందా? అంటే అవుననే ఫ్యాన్స్ అంటున్నారు. ఇటీవలి కాలంలో జాన్వీ ఫోటోషూట్లు కాస్ట్యూమ్ సెలెక్షన్ పరిశీలిస్తే.. నాటి రోజుల్లో శ్రీదేవి సెలక్షన్ కి నియరెస్ట్ గా ఉందనే కామెంట్లు అభిమానుల్లో వినిపిస్తున్నాయి. ఓల్డ్ డేస్ గోల్డెన్ డేస్ అన్న చందంగా నాటి స్టైలింగ్ ఇప్పటికీ సజీవంగానే ఉంది అంటే జాన్వీ లాంటి నవతరం నాయికలు ఇప్పటికీ ఆ ట్రెండ్ ని ఇష్టపడుతున్నారు కాబట్టే. తాజాగా జాన్వీ ధరించిన పింక్ పర్పుల్ ఫ్రాకు లేటెస్ట్ మోడల్ కానేకాదు. 80లలో శ్రీదేవి ధరించిన స్పెషల్ చిక్ డ్రెస్ అన్నది ఫ్యాన్స్ ఇట్టే గుర్తు పట్టేస్తున్నారు. ఆ రోజుల్లోనే శ్రీదేవి.. భానుప్రియ.. రాధ అద్భుతమైన డిజైనర్ డ్రెస్సుల్లో మెరిసిపోయేవారు. నేటితరానికి సీనియర్ నాయికలు స్ఫూర్తిగా నిలుస్తారనడంలో ఎలాంటి సందేహం లేదు. ముఖ్యంగా సమకాలీన కథానాయికల్లో శ్రీదేవి బెస్ట్ ఫ్యాషనిస్టాగా రాజ్యమేలారు. అప్పట్లో బ్లాక్ బస్టర్ ఇంక్విలాబ్-1984 (అమితాబ్ హీరో) చిత్రంలో శ్రీదేవి పింక్ ఫ్రాక్ సంథింగ్ స్పెషల్ గా ఆకట్టుకుంది. ఇప్పుడు ఆ వారతస్వాన్ని జాన్వీ కాపాడుతోందనే అభిమానులు భావిస్తున్నారు. కెరీర్ విషయానికి వస్తే.. ధడక్ చిత్రంతో రంగ ప్రవేశం చేసి కార్గిల్ గర్ల్ వరకూ నటవారసురాలు జాన్వీ ప్రయాణం ఎంతో ఎగ్జయిటింగ్ గానే సాగింది. ఇపుడు దోస్తానా 2 - రూహీ అఫ్జా లాంటి క్రేజీ చిత్రాల్లో జాన్వీ నటిస్తోంది. 2021-22 సీజన్ లో ఈ చిత్రాలన్నీ రిలీజ్ కానున్నాయి. ఢిల్లీలో పంజాబ్ రైతుల నిరసనల వల్ల జాన్వీ నటిస్తున్న జగ్ జగ్ జియో షూటింగ్ కి బ్రేక్ పడిన సంగతి తెలిసిందే.

# రష్మీ సొగసులు ఛమకు ఛమకులు



అందం విషయంలో అమ్మాయిలు బ్రహ్మదేవుడితో గట్టిగానే వాదించి ఉంటారు. వాళ్ల అందం చూసి ఆయన కూడా కాస్త మెత్తబడే ఉంటాడు. వాళ్ల పంతం తట్టుకోలేక అడిగినంత అందాన్ని సొంతం చేసి ఉంటాడు. అందాల రష్మీని చూస్తే ఇదంతా నిజమేననిపిస్తోంది. అసలే ఈ అమ్మాయికి కాస్త దూకుడు ఎక్కువ .. అందువలన ఆయన కంగారుపడిపోయి కొన్ని గ్రాముల గ్లామర్ ఎక్కువగానే కలిపి ఉంటాడు. అలా ఆమె మరిన్ని నగిషీలు పొందిన విషయం ఆమె మేని మెరుపులు .. విరుపులు చూస్తుంటేనే అర్థమవుతోంది. సోషల్ మీడియాలో రష్మీ చాలా యాక్టివ్ గా ఉంటుంది. తన లేటెస్ట్ ఫోటోలను ఇన్ స్టాలో పోస్ట్ చేస్తూ అభిమానుల్లో ఉత్సాహాన్ని పెంచుతూ ఉంటుంది. తాజాగా ఆమె నీలిరంగు చీర .. బ్లాక్ కలర్ బ్లౌజ్ ధరించిన ఫోటోలను పోస్ట్ చేసింది. అజంతా గుహల్లో కనిపించని శిల్పంలా .. అమర శిల్పి జక్కన్న చేతికి చిక్కని శిల్పంలా కొన్ని పోజులు కూడా ఇచ్చింది. పట్టును కరిగించి పోతపోసినట్టుగా కనిపించే మేనిఛాయతో కుర్రాళ్ల మతులు గతులు తప్పేలా చేస్తోంది. నీలి నెమలి మాదిరిగా నడుస్తూ వేల వయ్యారాలు ఒలకబోస్తోంది. కళ్లు కావు అవి కత్తెరలు .. చూపులు కావు అవి చురకత్తులు అన్నట్టుగా అవి కుర్రాళ్ల చిలిపితనంపై చురుక్కున దిగుతున్నాయి. వాళ్ల కలలు .. ఊహలన్నీ ఏకమై కాగుతున్నాయి. ఆమె నీడను టచ్ చేసినా చాలు అనే దిశగా వాళ్ల పడుచు మనసులన్నీ పరిగెడుతూ ఉన్నాయి. ఇలా ఫోటోలతో పొద్దు పుచ్చుకుం డా అనసూయ మాదిరిగా వెం డితెరపై సందడి చేయమని అడుగుతు న్నారు. ఇప్పటికే చాలా గ్యాప్ తీసేసు కున్నావ్ అంటూ అలుగుతున్నారు.






Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989